


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 242, పేజీలు - 09

శనివారం, డిసెంబర్ 09, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# తొలి ప్రజాదర్బార్..

## - ప్రజలతో సీఎం రేవంత్

- ప్రజా దర్బార్‌కు భారీగా తరలివచ్చిన ప్రజలు
- ఫిర్యాదులు స్వీకరించిన సీఎం
- జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో ప్రజా దర్బారు
- ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటుచేసిన సీఎం
- ప్రతి నెల వచ్చిన ప్రజల ఫిర్యాదులపై సమీక్ష



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌గా పేరు మారిన ప్రగతి భవన్‌లోకాంగ్రెస్ ప్రభుత్వం శుక్రవారం మొదటి ప్రజా దర్బార్ నిర్వహించింది. ప్రజా దర్బార్ నిర్వహిస్తామని ఎన్నికల ప్రచారంలో ఆ పార్టీ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే దీనిపై రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. జ్యోతిరావు పూలే భవన్‌లో ప్రజా దర్బారు శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. సీఎం నిన్నటి ప్రకటనతో తమ సమస్యలను చెప్పుకోడానికి ప్రగతి భవన్‌కు ప్రజలు భారీగా తరలివచ్చారు.

కొండపోచమ్మ ముంపు బాధితులు సీఎంను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. పరిహారం, పునరావాసం కల్పించలేదని సీఎంకి విన్నవించారు. వారి సమస్యను విన్న రేవంత్.. అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిని కలిసిన ఎన్ఎస్‌యూఐ విద్యార్థులు.. జేఈ ఉద్యోగ నియమాక పరీక్షను వాయిదా వేయాలని ఆయన కోరారు.

ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను సీఎం స్వీకరించారు. ప్రజా దర్బారులో వచ్చిన ప్రతీ ఫిర్యాదును పరిష్కరించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. 20 మంది సిబ్బందిని నియమించారు. వినతులను సంబంధిత జిల్లా కలెక్టర్లు, శాఖలకు సీఎం సిఫార్సు చేస్తున్నారు. ప్రజా దర్బారులో వచ్చిన ఫిర్యాదులను ప్రతి నెల సమీక్షించనున్నారు.

గురువారం జరిగిన తొలి క్యాబినెట్‌లో విద్యుత్ బకాయిలు రూ.85 వేలు కోట్లు ఉన్నట్టు అధికారులు వివరించారు. దీంతో ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్ రావు రాజీనామాను ఆమోదించవద్దని సూచించారు. శుక్రవారం జరిగే సమీక్షకు ఆయనను రావాల్సిందేనని స్పష్టం చేశారు.



ప్రగతి భవన్ ఇనుప కంచెలు బద్దలు కొట్టామని శుక్రవారం ఉదయం అక్కడ ప్రజా దర్బార్ నిర్వహిస్తామని ప్రకటించారు ప్రగతి భవన్ పేరుని జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌గా మారుస్తున్నట్లు

6లో ▶

## అంతకు మించిన తృప్తి ఏముంటుంది.?

### - ప్రజాదర్బార్ పై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్



తెలంగాణ సీఎంగా గురువారం పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం రేవంత్ రెడ్డి పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. అందులో ప్రధానమైనది 'ప్రజాదర్బార్'. ప్రగతి భవన్ పేరును 'జ్యోతిబాపూలే ప్రజా భవన్'గా మార్చి తమ సమస్యలను తెలపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగానే ప్రజా దర్బార్ నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం జ్యోతిబాపూలే ప్రజా భవన్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ నేపథ్యంలో 'ప్రజాదర్బార్' జరిగిన తీరుపై సీఎం ఆసక్తికర ట్వీట్ చేశారు. 'జనం కష్టాలు వింటూ కన్నీళ్లు తుడుస్తూ తొలి ప్రజా దర్బార్ సాగింది. జనం నుంచి ఎదిగి ఆ జనం గుండె చప్పుడు విని, వాళ్ల సేవకుడిగా సహాయం చేసే అవకాశం రావడానికి మించిన తృప్తి ఏముంటుంది.' అని ఆయన ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. దీంతో పాటు ప్రజాదర్బార్ లో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తోన్న వీడియోను షేర్ చేశారు.

## టీఎంసీ ఎంపీ మహువా

# మొయిత్రాపై బహిష్కరణ వేటు

### - ఇక సీబీఐతో వేధిస్తారని మహువా సంచలన ఆరోపణలు




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పార్లమెంటులో ప్రశ్నలు అడిగేందుకు వ్యాపార వేత్త నుంచి డబ్బులు, బహుమతులు తీసుకున్నారని తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రాకు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఈ కేసులో విచారణ జరిపి ఎథిక్స్ కమిటీ ఇచ్చిన నివేదికకు ఆమోదం తెలిపిన లోక్‌సభ ఆమెను సభ నుంచి బహిష్కరిస్తూ వేటు వేసింది. ఎంపీ మహువా మొయిత్రా అనైతికంగా, అమర్యాదకరంగా ప్రవర్తించారని ఎథిక్స్ కమిటీ చేసిన తీర్మానాన్ని లోక్‌సభ అంగీకరించింది. మహువా మొయిత్రా ఇక ఎంపీగా కొనసాగడం తగదని స్పీకర్ ఓం బిర్లా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఆమె లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ.. మహువా మొయిత్రాను సభ నుంచి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. మహువా మొయిత్రాపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి పార్లమెంటు ఎథిక్స్ కమిటీ ఇచ్చిన నివేదికను శుక్రవారం మధ్యాహ్నం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దీని తర్వాత మహువా మొయిత్రాను లోక్‌సభ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తీర్మానం ప్రవేశ పెట్టారు. అయితే మహువా

6లో ▶

# సీఈవోకు చంద్రబాబు లేఖ

### - ఓట్ల అవకతవకలపై చర్యలు తీసుకోవాలని వినతి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి లేఖ రాశారు. రాష్ట్రంలో అధికార వైసీపీ ఓట్ల అవకతవకలకు పాల్పడుతోందని, ఎలక్టోరల్ మాన్యువల్ ప్రకారం ఓటర్ల జాబితాలో మార్పులు జరగడం లేదని ఆరోపించారు. 'ఓటర్ల జాబితాను పూర్తిగా పరిశీలించి డబుల్ ఎంట్రీలను తొలగించాలి. ఇప్పటికే డబుల్ ఎంట్రీలు గుర్తిస్తున్నారు. మరణించిన వారి ఓట్లు ఇంకా జాబితాలోనే ఉన్నాయి. అధికార పార్టీ నేతలు ఆన్ లైన్ లో ఇష్టానుసారంగా ఓట్లు నమోదు

6లో ▶

## కేసీఆర్ తుంటి మార్పిడి

# సర్జరీ సక్సెస్

### - బీఆర్ఎస్ శ్రేణులు హర్షం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ కు సర్జరీ సక్సెస్ అయింది. సోమాజీగూడలోని యశోద హాస్పిటల్ వైద్యులు మాజీ సీఎం కేసీఆర్ కు హిప్ రిప్లేస్‌మెంట్ సర్జరీ విజయవంతంగా పూర్తి చేశారు. శుక్రవారం సాయంత్రం ప్రారంభమైన తుంటి ఎముక మార్పిడి సర్జరీ రాత్రికి పూర్తియింది. సర్జరీ పూర్తయిన అనంతరం కేసీఆర్ ను ఆపరేషన్ థియేటర్ నుంచి ఐసీయూకి తరలించారు. పార్టీ అధినేతకు సర్జరీ సక్సెస్ అయిందని తెలియగానే బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. త్వరలోనే కేసీఆర్ కోలుకుని తమ మధ్యకు వస్తాడన్నారు. కేసీఆర్ సతీమణి శోభ కుమారుడు కేటీఆర్, కుమార్తె కవిత, హరీష్ రావు, సంతోష్ తదితరులు

6లో ▶

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో

# సీఎం జగన్

- తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పరిశీలన
- వాలంటీర్ల ద్వారా ఒక్కొక్కరికి రూ.2,500
- బాధితులకు అండగా ఉంటామన్న సీఎం





**తిరుపతి (ప్రశ్న న్యూస్)** సీఎం జగన్ తుపాను ప్రభావిత ప్రాంతాలైన తిరుపతి, బాపట్ల జిల్లాల్లో పర్యటిస్తున్నారు. శుక్రవారం ఉదయం ప్రత్యేక హెలికాప్టర్ లో తిరుపతి జిల్లాకు చేరుకున్న ఆయన, అధికారులతో కలిసి వాకాడు మండలం విద్యానగర్ వెళ్లారు. అనంతరం బాలిరెడ్డి పాలెం వెళ్లి అక్కడ స్వర్ణముఖి నది కట్ట తెగిన ప్రాంతాలను పరిశీలించారు. అక్కడి బాధిత గ్రామస్థులు, రైతులతో మాట్లాడారు. పంట నష్టం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తుపాను ప్రభావంపై ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శించారు. తర్వాత మురుప్రోలు వారిపాలెం, కర్లపాలెం, బుద్దాం గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులకు నేరుగా మాట్లాడనున్నారు. అంతకు ముందు తిరుపతి జిల్లాలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ వ్యూ ద్వారా దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. మిగ్ జాం తుపాను

6లో ▶

# తెలంగాణ ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్

### - నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాల్లోనే ఇటీవలి ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేలు ప్రమాణం చేయనున్నారు. అయితే ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ప్రమాణ స్వీకరం చేయించనున్నారు. అయితే ఈ ప్రొటెం స్పీకర్‌గా ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ వ్యవహరించనున్నారు. ఈ క్రమంలోనే ప్రొటెం స్పీకర్ చేత రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ ప్రమాణం చేయించనున్నారు. శనివారం ఉదయం 8.30 గంటలకు ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఓవైసీతో గవర్నర్ ప్రమాణం చేయించనున్నారు. ఆ తర్వాత శాసనసభలో ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ హొదాలో అక్బరుద్దీన్ ఓవైసీ ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఎంఐఎం తరఫున అక్బరుద్దీన్ ఓవైసీ ఇప్పటివరకు 6 సార్లు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నికైన సభ్యులతో మొదటగా ప్రమాణ స్వీకారం చేయించి స్పీకర్‌ను ఎన్నుకునే వరకు ప్రొటెం స్పీకర్ బాధ్యతలను అక్బరుద్దీన్ ఓవైసీ నిర్వహించాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో గెలిచిన వారిలో అత్యధికంగా

6లో ▶

# అసెంబ్లీ సమావేశం బైకాట్

### - ఎమ్మెల్యేలుగా ప్రమాణానికి బీజేపీ దూరం
### - అక్బరుద్దీనే కారణమన్న రాజాసింగ్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అసెంబ్లీని బహిష్కరిస్తున్నామని తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యేలు ప్రకటించారు. ఎమ్మెల్యేలతో ప్రమాణం చేయించేందుకు ప్రొటెం స్పీకర్ గా అక్బరుద్దీన్ ఓవైసీపీ ఎంపికయ్యారు. అయితే ఆయన ఎదుట ప్రమాణం చేయబోమని బీజేపీ చెబుతోంది. కాసిం రిజ్వి వారసుడు అక్బరుద్దీన్ ఓవైసీ ఆయన ముందు తాను ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనని రాజాసింగ్ ప్రకటించారు. 15 నిమిషాలు సమయం ఇస్తే 100 కోట్ల హిందువులను చంపేస్తానని అన్న వ్యక్తి అక్బరుద్దీన్ అని గుర్తు చేశారు. దేశానికి, హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడే వ్యక్తికి ప్రోటెం స్పీకర్ గా కాంగ్రెస్ పార్టీ చేసిందని ఆరోపించారు. ఇప్పుడు ఎవరు దోస్త్, ఎవరు దుష్మన్ అర్థం అవుతుందా

6లో ▶

# ద్వాదశ రూపాల్లో సూర్యుడి ఫొటోలు

### - అతి సమీపం నుంచి



**బెంగుళూరు (ప్రశ్న న్యూస్)** సూర్యుడిపై సరికొత్త అధ్యయనాలను చేయడానికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ.. ఇస్రో పంపించిన ఆదిత్య ఎల్1 తన పని మరింత ముమ్మరం చేసింది. ఇదివరకే భూ కక్ష్యను దాటుకున్న ఈ శాటిలైట్ ఆదిత్యుడి వైపు దూసుకెళ్తోంది. తన గమ్యస్థానానికి చేరువ అవుతోంది. ప్రయోగించిన తేదీ నుంచి ఆదిత్య ఎల్1 శాటిలైట్ 125 రోజుల్లో నిర్దేశిత గమ్య స్థానం లాగ్రాంజ్ పాయింట్ 1కు చేరుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఈ పాయింట్‌కు అతి సమీపంలో

6లో ▶

# నేటి నుంచే మహాలక్ష్మి పథకం అమలు

### - మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, జీవో జారీ




**హైదరాబాద్ :** తెలంగాణలో కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారు తాను ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే దిశగా కార్యాచరణ ప్రారంభించింది. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించిన మహాలక్ష్మి పథకాన్ని నేటి నుంచి ప్రారంభించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా డిసెంబర్ 9న మధ్యాహ్నం 1:30 నిమిషాలకు అసెంబ్లీ ప్రాంగణంలో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ మేరకు టీఎస్ ఆర్టీసీ ఎండీ

6లో ▶

## 18 సం: వయస్సు నిండిన యువతి, యువకులు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలి.

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )భారత దేశం ప్రజాస్వామ్య దేశం , ప్రజలే ప్రభుత్వాలను ఏర్పాటు చేసే విధానం లో ఓటు హక్కు విలువైనదని, ఓటు తో దేశాన్ని , భవిష్యత్తును మార్చుకోవాలని, ఓటుహక్కు ప్రజలందరికీ సమానంగా ఉంటుందన్నారు. నూతనంగా 18 సం:వయస్సు నిండిన యువతి యువకులు తప్పని సరిగాఓటున మోదుచేసుకోవాలనీ, భవిష్యత్తు ను మార్చుకోవాలని శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫోరమ్ 6 ద్వారా నమోదు చేసుకున్న వారి ఓటును బి ఎల్ ఓ లు , బి ఎల్ ఓ సూపర్ వైజర్ లు ద్వారా ఆన్లైన్ ప్రక్రియ వేగవంతం చేయించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు 01,జనవరి,2024 నాటికీ ,18 సం: రాలు నిండిన యువతి యువకులు నూతన ఓటరుగా ఫారం 6 ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. 06 ,జనవరి, 2024,న ముసాయిదా జాబితా ప్రకటన ,08, ఫ్రిబ్రవరి, 2024 న, తుది ఓటరు జాబితా ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు . 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు ఆన్లైన్ ద్వారా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేలా ,అవగాహన కలిగిస్తూ అధికారులు ప్రోత్సహించాలని కోరారు ,ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం బూతులెవల్ అధికారులకు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. గ్రామాల వారీగా ఫామ్ 6, ను త్వరిత గతిన ఆన్లైన్ పక్రియ పూర్తి చేయాలని బి ఎల్ ఓ ల సూపర్వైజర్ ద్వారా సమాచారంతెలుసుకోవాలన్నారు.త్వరలో స్థానిక సంస్థలకు జరగబోయే ఎన్నికల దృష్ట్యా నూతనంగా ఓటరునమోదు పై విస్తృత అవగాహన కల్గిఉండలన్నరు.

## వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఏడవ బ్రాంచ్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని గంగారాం లో నూతనంగా ఏర్పాటు చేసిన వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈ రోజు హాస్పిటల్ ప్రాంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, ఇక్కడి ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా



హాస్పిటల్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కంటి సంబంధిత వ్యాదుల వైద్యం కొరకు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేవిధంగా,అన్ని రకాల వసతులతో సకల సౌకర్యలతో హాస్పిటల్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, పేద,మధ్యతరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని సరసమైన ధరలకు వైద్యం అందించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మిద్దెల మల్లారెడ్డి, జనార్ధన్, బాబు మెహన్ మల్లేష్, ప్రశాంత్,జ్ఞానేశ్వర్, రాజు,గోపి, భగత్, వాసన్ ఐ కేర్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రేస్ ఓల్డ్ ఏజ్ హెూమ్ వృద్ధాశ్రమాన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని మిత్ర హిల్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రేస్ ఓల్డ్ ఏజ్ హెూమ్ వృద్ధాశ్రమాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వృద్ధులకు అన్ని రకాల వసతులతో,సకల సౌకర్యాలతో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయడం అభినందనీయం అని, ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు.తల్లిదండ్రులు దైవంతో సమానం అని, వారి వృధాప్యంలో బాగా చూసుకోవాలని వారి యోగక్షేమాలు చూసుకొని,వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, కోనేరు ప్రసాద్,ప్రసాద్,యతేష్, గ్రేస్ ఓల్డ్ ఏజ్ హెూమ్ వృద్ధాశ్రమం చైర్మన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి లోని రంగనాథ స్వామి దేవాలయం ప్రాంగణంలో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహెూత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయి బాబా,అయ్యప్ప స్వాములు భక్తులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజు ముదిరాజు,ప్రసాద్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరగని యోగా గురువు అల్లే సత్తయ్య

### అందరికీ ఉచితంగా యోగ శిక్షణ





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అల్లె సత్తయ్య ఆర్టీసీ డ్రైవర్ ఫలక్ నూమా డిపో యందు తన విధులు నిర్వహిస్తూ ఉండగా తన మస్తకంలో మధనం కదలింది.మనో నేత్రానికి ఊహించని దృష్యం గోచరించింది స్మృతి పథంలో ఆలోచన కెరటాలు తుఫాను రేపినాయి. మానవ జీవితం అర్ధాంతరంగా ముగిసిపోతుంది. కారణం అంతు చిక్కడం లేదు. ఆహార్యం అన్వేషణ ప్రారంభించాడు పరమాత్మ నిండు నూరేళ్ల జీవించడానికి ఆయువు పోస్తే నిష్కారణంగానిష్క్రమిస్తున్నారు. దీనిని నివారించే శక్తి లేదా అని శోదనచేయగా మూల మంత్రం లభించింది అదే యోగ ఈ "యోగ" సాధన ద్వారా ఆరోగ్యానికి ఎన్ని ఆటుపోట్లు, అవంతరాలు సంభవించిన అలహెూకగా అదిగమిస్తూ సునాయాసంగా జీవించవచ్చుఉత్సాహంగా ఉల్లాసంగా జీవన నావను ఆ భగవంతుడు ఏర్పర్చిన సదనానికి చేరవచ్చునే కృతనిశ్చయంతోఉక్కు సంకల్పంతో "యోగ"శిక్షణ రాందేవ్ బాబా వద్ద ఉన్న శిక్షణాలాయంలో శిక్షణలో పరిపూర్ణత సాధించి తన ఆరోగ్యంతో పాటు జన ఆరోగ్యాలను సంరక్షించాలనే సంకల్ప దీక్షతో గత 9సం"రాలుగా నిర్వీరామ కృషితో అహర్నిశలు కార్మికుడిగా, కర్శకుడిగా, శ్రామికుడిగా శ్రమిస్తున్న కర్మ యోగి అల్లె సత్తయ్య ను ప్రజలు అభినందిస్తున్నారు.

## శ్రీశైల క్షేత్రం లో నిత్య అన్నదాన వితరణ కు రూ, లక్ష విరాళం

### దాతకు బాండు అందజేస్తున్న ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్నదానికి, కుర్నూల్ వాస్తవ్యులు పల్లె పురుషోత్తం రెడ్డి 1,00,000/- విరాళాన్ని ఆలయ సహాయ కార్యిర్వహణాధికారి ఫణీంద్ర ప్రసాద్ కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు.

## విద్యార్థుల హాజరు, ప్రగతిపై ప్రత్యేక దృష్టి

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి** విద్యార్థుల హాజరు, ప్రగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లాలో ఎంపిక చేసిన ఐదు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఐదు ముఖ్యమైన అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, పేరెంట్స్ టీచర్ సమావేశం ఏర్పాటు చేసి చర్చించి సమస్యలను పరిష్కరించాలని, ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలకు సంబంధించిన లెస్సన్ ప్లాన్, టి.ఎల్.ఎం. తయారు చేసుకుని లెర్నింగ్ అవుట్ కమ్స్ రాబట్టాలని, ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులచే చేయిస్తున్న కృత్యాలను వాట్సాప్ గ్రూపుల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు పంపించాలని, తల్లిదండ్రులతో ఏర్పాటు చేసే సమావేశంలో విద్యార్థుల ద్వారా ప్రదర్శనలు ఇచ్చే విధంగా చూడాలని, దీని ఫలితంగా పాఠశాలలో జరిగే బోధన, అభ్యాసాలపై నమ్మకం కలుగుతుందని సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న కిచెన్ గార్డెన్ ద్వారా వచ్చే కూరగాయలను మధ్యాహ్న భోజనంలో ఉపయోగించాలని, అలాగే అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ అంశాలను దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. నెల చివరన తొలి మెట్టు, ఉన్నతి లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాంపై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు.

## ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్

**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ తొలి సమావేశాలకు ప్రొటెం స్పీకర్‌గా ఎవరు వ్యవహరిస్తారనేది చర్చకు ఎండ్ కార్డు పడింది. ఎంఐఎం పార్టీకి చెందిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించనున్నారు. డిసెంబరు 9న కొత్త సభ కొలువుదీరి.. ఎన్నికైన ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేయనున్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులతో మొదటగా ప్రమాణ స్వీకారం చేయించి స్పీకర్‌ను ఎన్నుకునేంత వరకు ప్రొటెం స్పీకర్ బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించమని కాంగ్రెస్ కోరడంతో.. అక్బరుద్దీన్ అంగీకరించారు. ప్రొటెం స్పీకర్ ముందుగా సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అనంతరం స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరుగుతుందిశాసనసభ స్పీకర్‌గా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కాంగ్రెస్ ఎంపిక చేసింది. కాంగ్రెస్‌కు 64 సభ్యుల బలం ఉండగా, మిత్రపక్షమైన సీపీఐకి ఒక స్థానం ఉంది. మెజారిటీ స్పష్టంగా ఉన్నందున స్పీకర్ ఎంపిక లాంఛనప్రాయం కానుంది. అధిష్ఠానం అన్ని కోణాల్లో ఆలోచించి దళిత వర్గానికి చెందిన ప్రసాద్‌ను స్పీకర్ పదవికి ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.మూడు రోజుల పాటు సమావేశాలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. సీఎంగా రేవంత్‌రెడ్డి 11 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. నిన్న గురువారం) తొలి కేబినెట్ సమావేశం కూడా నిర్వహించారు. ఆరు గ్యారెంటీలపై చర్చించారు. అలాగే రేపు (శనివారం) తెలంగాణ అసెంబ్లీ సమావేశం నిర్వహించాలని కూడా నిర్ణయించారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేలు... శాసనసభలో ప్రమాణస్వీకారం చేయించేందుకు ఈ సెషన్ నిర్వహించబోతున్నారు. ఎమ్మెల్యేలతో ప్రమాణస్వీకారం చేయించేందుకు ప్రొటెం స్పీకర్‌ను గవర్నర్ తమిళిసై నియమించనున్నారు. ఇవాళ ఈ ప్రక్రియ జరగనుంది. ప్రొటెం స్పీకర్ గర్నవర్ సమక్షంలో రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత ప్రొటెం స్పీకర్ శాసనసభలో అధ్యక్ష స్థానంలో ఉండి.. 118 మంది ఎమ్మెల్యేలతో ప్రమాణస్వీకారం చేయిస్తారు. ప్రొటెం స్పీకర్‌గా ఎవరిని నియమిస్తారు అన్నది కూడా ఆసక్తిగా మారింది. శాసనసభలో సీనియర్లుగా ఉన్న ఎమ్మెల్యేలను ప్రోటెమ్ స్పీకర్‌గా ఎంపిక చేయడం ఎప్పటి నుంచో వస్తున్న ఆనవాయితీ. ఆ ప్రకారం చూస్తే సభలో ప్రస్తుతం సభలో అందరి కన్నా సీనియర్ మాజీ సీఎం కేసీఆర్. ఆయన తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇక... మాజీ మంత్రి హరీష్‌రావు, పోచారం శ్రీనివాసరెడ్డి ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఇక అక్బరుద్దీన్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, దానం నాగేందర్, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్? కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు ఆరుసార్లు ఎమ్మెల్యేలుగా గెలిచారు. వీరిలో ఎవరైనా ప్రోటెమ్ స్పీకర్‌గా వ్యవహరించడానికి అంగీకరిస్తే ప్రాసెస్ జరుగుతుంది. ఒకవేళ అంగీకరించకపోతే... ప్రత్యామ్నాయంగా ఇతరులను ఎంపిక చేసి ఆ ప్రక్రియను పూర్తి చేయిస్తారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు ప్రొటెం స్పీకర్‌గా ఉండేందుకు సహజంగానే ఇష్టపడరు. కనుక... కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన సీనియర్ సభ్యుల్లోనే ఒకరిని ప్రొటెం స్పీకర్‌గా ఎన్నుకునే అవకాశం ఉందని సమాచారం. ప్రోటెమ్ స్పీకర్‌గా ముందుకొచ్చే ఎమ్మెల్యే ముందుగా రాజ్‌భవన్‌లో గవర్నర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాతనే సభలో కొత్త ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. రేపు అసెంబ్లీ సెషన్ పెట్టాలని నిర్ణయించడంతో... ఇవాళే ప్రొటెం స్పీకర్ నియామకం జరగాల్సి ఉంది.స్పీకర్‌గా ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఉండే అవకాశం ఉంది. ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం తర్వాత అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక కోసం నోటిఫికేషన్ జారీ చేస్తారు. ఈనెల 10వ తేదీ (ఆదివారం) లేదా ఈనెల 11వ తేదీ (సోమవారం) స్పీకర్ ఎన్నిక జరిగే అవకాశం ఉంది. స్పీకర్‌గా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌ను కాంగ్రెస్ హైకమాండ్ ఇప్పటికే ప్రకటించింది. దీంతో ఆయన ఒక్కరే ఈ పదవికి నామినేషన్ దాఖలు చేసే అవకాశం కనిపిస్తోంది. దీంతో స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ ఎన్నిక ఏకగ్రీవం కానుంది. స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత... కాసేపు సభను నడిపిస్తారు. శనివారం) నిర్వహించబోతున్న శాసనసభ... కేవలం ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారాల వరకే పరిమితమవుతుందని సంబంధింత వర్గాల ఉంచి సమాచారం అందుతుంది. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక తదితర కీలకమైన అంశాలను చర్చించేందుకు మరోసారి సెషన్ ఉండొచ్చని సమాచారం వస్తోంది. అయితే... ఈ అసెంబ్లీ సెషన్‌ని ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి.

## సైకో కిల్లర్ కిష్టప్ప

**హైదరాబాద్ :** తెలంగాణలోని వికారాబాద్ జిల్లా లో సంచలనం రేపిన మహిళల హత్యల కేసును పోలీసులు ఛేదించారు. మహిళలను కిడ్నాప్ చేసి హత్య చేస్తున్న సైకో కిల్లర్ కిష్టప్ప ను తాండూరు పోలీసులు అరెస్ట్ చేశారు. రెండు రోజుల కిందట ఓ మహిళను కిడ్నాప్ చేసి హత్య కేసులో పోలీసులు నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. మొత్తం ఆరు మంది మహిళలను హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు.వికారాబాద్ జిల్లా తాండూరులో సైకో కిల్లర్ కిష్టప్ప వరుసగా మహిళల్ని హత్య చేస్తున్నాడు. ఈ క్రమంలో గత నెల చివర్లో ఓ మహిళను హత్య చేసి గోనె సంచిలో మూటకట్టి పడేశాడని పోలీసులు చెప్పారు. ఉపాధి పేరుతో ఇప్పటివరకూ ఆరుగురు మహిళ్ని జాబ్, పని పేరుతో రప్పించి కిడ్నాప్ చేస్తున్నాడు. ఆపై మహిళల్ని దారుణంగా హత్య చేసి శవాన్ని మూటకట్టి పడేస్తున్నాడని తెలిపారు. నవంబర్ 29న ఓ మహిళ అదృశ్యమైంది. అర్ధరాత్రి దాటిన తరువాత కూడా ఆమె ఇంటికి రాలేదని కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు ఓ సీసీటీవీ ఫుటేజీ దొరికింది. అది పరిశీలించగా అదృశ్యమైన మహిళ ఓ వ్యక్తితో మాట్లాడుతున్నట్లు గుర్తించి అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ధరూర్ మండలం పెద్దేముల్ గ్రామానికి చెందిన కిష్టప్పగా గుర్తించారు. తాను కేవలం ఆమెతో మాట్లాడాను కానీ, ఆ తరువాత ఏం జరిగిందో తెలియదన్నాడు. అతడి ప్రవర్తనపై అనుమానం వచ్చి తమదైనశైలిలో పోలీసులు విచారణ చేపట్టడంతో నిందితుడు అసలు విషయాన్ని చెప్పాడు. మహిళను అడవిలోకి తీసుకెళ్లి చీరను మెడకు బిగించి ఊపిరాడకుండా చేసి హత్య చేశాడని తాండూరు పోలీసులు వివరించారు. మహిళ వద్ద ఉన్న నగదు, కాళ్లకు ఉన్న వెండి పట్టీలు తీసుకుని పారిపోయినట్లు అంగీకరించాడు. గతంలో జిల్లాలో ఇదే తీరుగా నమోదైన కేసుల్లోనూ మహిళల్ని కిష్టప్పే హత్యచేసి ఉంటాడని పోలీసులు వరుస హత్యల కేసును పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు.ఇటీవల జరిగిన ఇద్దరు మహిళల హత్య కేసుల్లో విచారణతో గతంలో జరిగిన మహిళ కిడ్నాప్, హత్యలు కిష్టయ్యే హత్య చేశాడని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఉపాధి పేరుతో మహిళల్ని నమ్మించి, కూలీ పనులు చేసే వారిని ఫోన్ చేసి రప్పించి హత్యలు చేస్తారని తెలుస్తోంది. మహిళ్ని హత్య చేసి వారి వద్ద ఉన్న బంగారం చైన్, కాలికి ఉన్న పట్టీలు, నగదు తీసుకుంటాడు. మృతదేహాల్ని మూటకట్టి ఎవరికీ అనుమానం రాకుండా నిర్మానుష్యమైన ప్రాంతాల్లో పడేస్తాడని పోలీసులు చెబుతున్నారు. కూలీలు, ఉపాధి కోసం చేస్తున్న మహిళల్ని టార్గెట్ చేసి హత్యలు చేస్తూ తప్పించుకుని తిరుగుతున్న సైకో కిల్లర్ కిష్టప్పను ఇటీవల జరిగిన హత్య కేసులో అరెస్ట్ చేశారు.

## ఆలయానికి పెరిగిన ఆదాయం...

### - కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి

**మద్దికేర** మద్దికేర మండల పరిధిలోని పెరవలి గ్రామంలో వెలసిన శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథస్వామి ఆలయానికి లక్షా నలభై ఎనిమిది వేల రూపాయల ఆదాయం పెరిగిందని ఆలయ కార్యనిర్వాహనాధికారి చంద్రశేఖర్ రెడ్డి,పాలక మండలి అధ్యక్షుడు దస్తగిరి గౌడ్ లు తెలిపారు. గురువారం ఆలయ పరిధిలోని కాలక్షేప మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదోని డివిజన్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో2024 జనవరి ఒకటి నుండి 2024 డిసెంబర్ ముప్పై ఒకటి వరకు టెంకాయలు, తమలపాకులు అమ్ముకొనేందుకు బహిరంగ వేలం పాట నిర్వహించారు.వేలం పాట ను దక్కించుకునేందుకు ఎనిమిది మంది పోటా పోటీ పడ్డారు.చివరకు బాల్యం రవి పది లక్షల యాభై ఐదు వేలరూపాయలకు వేలం పాట దక్కించుకున్నాడు.గత ఏడాది నిర్వహించిన వేలం పాట తొమ్మిది లక్షల ఏడు వేల రూపాయలని,గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది లక్షా నలభై ఎనిమిది వేల రూపాయలు పెరిగిందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కోమండూరి రంగనాథాచార్యులు బృందం, పాలకమండలి సభ్యులు లక్ష్మీరెడ్డి,చిన్న పక్కిరప్ప,జర్రప్ప,నాగన్న,ఆలయ సిబ్బంది పలువురు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పంటల సాగులో సస్యరక్షణ మరియు యాజమాన్య పద్ధతులను పాటించాలి...

రైతులు సాగు చేసే పంటలలో సస్యరక్షణ మరియు యాజమాన్య పద్ధతుల ద్వారా మంచి దిగుబడిని రాబట్ట వచ్చని మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు.శుక్రవారం రోజున మండల కేంద్రమైన మద్దికేరలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఏవో రవి మాట్లాడుతూ రబిలో సాగు చేసిన పంటలకు సంబంధించి పంట నమోదును ప్రతి రైతు ఖచ్చితంగా చేయించుకోవాలని ఏవో తెలియజేశారు. అదేవిధంగా మద్దికేర మండలంను కరువు మండలంగా ప్రకటించినందున పంట నష్టపరిహారం కొరకు ఉన్నతాధికారులకు నివేదికలు పంపడం జరిగిందని ఆయన తెలియజేశారు.రబీలో సాగు చేసే పప్పు శనగ మరియు తదితర పంటల పరిరక్షణ కొరకు సస్యరక్షణ మరియు యాజమాన్య పద్ధతులను ఏవో సలహా మండలి సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భోజరాజు,సలహా మండలి సభ్యులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పేషెంట్ల కోసం స్పెషల్ మ్యాట్రిమోనీ..

# దీని వెనుక ఓ కన్నీటి గాథ!



లక్షల జీతం, లక్షణమైన కుటుంబం ఉన్న వారికే సరైన తోడు దొరకడం కష్టం అవుతున్నది. ఇక, క్యాన్సర్ లాంటి తీవ్ర వ్యాధుల నుంచి కోలుకున్నవారికి, ఇప్పటికీ దీర్ఘకాలిక రుగ్మతలతో పోరాడుతున్నవారికి జీవిత భాగస్వామి లభించడం అసాధ్యమైన వ్యవహారమే. చూసిచూసి ఎవరు మాత్రం ధైర్యం చేస్తారు? అంతమాత్రాన ఆ జీవితాలు ఒంటరిగా గడిచిపోవాల్సిందేనా? 'లేదు.. లేదు. మేమున్నాం' అంటున్నాయి 'ఆత్మన్ మ్యాట్రిమోనియల్' లాంటి ఆన్‌లైన్ వివాహ వేదికలు.
ఎనిమిదేండ్ల కింది ముచ్చట%% అప్పటికే నీల్‌కు (మారుపేరు) ముప్పయ్యేండ్లు దాటాయి. సంబంధాలు చూస్తున్నారు. తమ కొడుకు పెండ్లి అంత సులువైన పని కాదని అతని తల్లిదండ్రులకూ తెలుసు. నీల్ ఐటీ రంగంలో పెద్ద స్థాయిలో ఉన్నాడు. కానీ ఎంటెక్ చదువుతున్నప్పుడే హాడ్కిన్స్ లింఫోమా అనే క్యాన్సర్ బారిన పడ్డాడు. దాంతో ఆ ఇరవై మూడేండ్ల యువకుడి జీవితం ఒక్కసారిగా తలకిందులైపోయింది. ఐదేండ్లపాటు చికిత్స తీసుకున్నాడు. చాలా డబ్బు ఖర్చయ్యింది. దీనివల్ల, నీల్ వివాహ ప్రయత్నం వాయిదా పడింది. తన దోస్తులతో పోలిస్తే ఆలస్యంగా ఉద్యోగ జీవితం మొదలుపెట్టాడు. అలా 30వ ఏట పెండ్లి ప్రయత్నాలు ప్రారంభించాడు. మ్యారేజ్ బ్యూరోలు, ఆన్‌లైన్ వివాహ వేదికల్లో వివరాలు నమోదు చేసుకున్నాడు. అయితే తనకు పెండ్లి కూతురు దొరకడం కష్టమేనని నీల్‌కు తెలుసు. దానికి మానసికంగా సంసిద్ధంగా ఉన్నాడు కూడా. "నేను దేన్నీ దాచి ఉంచాలని అనుకోలేదు. క్యాన్సర్ నుంచి కోలుకున్నానని నా బయోడేటాలో స్పష్టంగా పేర్కొన్నాను" అంటాడు నీల్. అయితే, దాదాపు ఏడేండ్లపాటు నీల్ ప్రొఫైల్ పట్ల ఎవ్వరూ ఆసక్తి చూపలేదు. పోనీ తన లాంటివాళ్లే ఎవరైనా దొరుకుతారేమోనని ఆదిశగా ప్రయత్నం మొదలుపెట్టాడు. మొత్తానికి ఎనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత నీల్ ఆశ ఫలించింది. తనలాగే క్యాన్సర్‌ను జయించిన రియాతో (మారుపేరు) అతని పెండ్లయింది. అందుకే "క్యాన్సర్ ఏదైనా సరే మీరు జీవితం గడిపేయవచ్చు. కానీ, పెండ్లి అంతకంటే ముఖ్యమైంది. తగిన తోడు ఉండాల్సిందే" అంటాడు నీల్. అసాధ్యమనుకున్న పనిని సుసాధ్యం చేసిపెట్టిన సంస్థ 'ఆత్మన్ మ్యాట్రిమోనియల్' వెబ్‌సైట్. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న, కోలుకుంటున్నవారికి సరైన తోడును వెతికి పెట్టే భారాన్ని తలకెత్తుకున్న ఈ సంస్థ పుట్టుక కథ గురించి తెలుసుకోవాల్సిందే.

### సొంత అనుభవంతో

'ఆత్మన్ మ్యాట్రిమోనియల్' వెబ్‌సైట్ క్యాన్సర్, హెచ్‌ఐవీ, తలసేమియా, మధుమేహం, ఇతర అనారోగ్యాలు ఉన్నవాళ్లకు జీవిత భాగస్వాములను వెతికిపెడుతుంది. సుప్రియ షిండే, రాహుల్ షిండే దంపతులు దీనిని ప్రారంభించారు. ఈ దంపతులు తమ దగ్గరికి వచ్చేవారికి కౌన్సెలింగ్ కూడా ఇస్తారు. పెండ్లయిన 15 రోజులకే రాహుల్‌కు క్రానిక్ మైలాయిడ్ లుకేమియా (సీఎంఎల్) అనే రక్త క్యాన్సర్ నిర్ధారణ అయ్యింది. దాంతో కొంతకాలానికి తన భర్త క్షేమం కోసం సుప్రియ ఇతర క్యాన్సర్ రోగులు, వారి కుటుంబసభ్యులతో సంప్రదింపులు మొదలు పెట్టింది. వారి అనుభవాలను అర్థం చేసుకుని భర్తకు సపర్యలు చేసింది. పుణెలోని దీనానాథ్ మంగేష్కర్ హాస్పిటల్ అండ్ రీసెర్చి సెంటర్‌లో కౌన్సెలింగ్ సెషన్లకూ హాజరయ్యింది. విస్తృత అధ్యయనం తర్వాత తమలాంటి వారికి సాయం చేసే సంస్థలు అంతగా లేవని రాహుల్, సుప్రియ గుర్తించారు. అలా ఇతరుల సహాయం కోసం చూడకుండా.. సొంతంగా ఏదైనా చేయాలని సంకల్పించుకున్నారు. అలా మొదలైందే 'ఆత్మన్ మ్యాట్రిమొనీ' వెబ్‌సైట్. దీని ప్రధాన కార్యాలయం పుణెలో ఉంది. వెబ్‌సైట్‌లో పేరు, వివరాలు నమోదు చేసుకున్నవారికి మొదట కౌన్సెలింగ్ ఇస్తారు. ఏ జంటకైనా కలిసి ఉండటం ఇష్టమైతే తమ అభిప్రాయాలు, ఆరోగ్య వివరాలను పంచుకునే అవకాశం ఇస్తారు. ఆ జంట పెండ్లికి సమ్మతిస్తే ఇద్దరి తరఫు డాక్టర్లతో రెండు కుటుంబాలతో సమావేశం ఏర్పాటు చేస్తారు. అలా ఒకరి గురించి ఒకరికి పూర్తి అవగాహన, నమ్మకం కుదిరిన తర్వాత పెండ్లి జరిపిస్తారు. అలా ఇప్పటివరకు ఎంతోమంది దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవాళ్లు, వాటిని జయించి కోలుకున్న వాళ్లు ఒక్కటయ్యారు. కాకపోతే పేర్లు నమోదు చేసుకుంటున్న అమ్మాయిల సంఖ్య తక్కువగా ఉంటున్నది. "నిజమే. ఈ ధోరణి కొంతబాధగా అనిపిస్తున్నది. అమ్మాయిల ఆరోగ్య వివరాలు చెప్పడానికి కుటుంబసభ్యులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో సరైన సంబంధాలు అందించలేకపోతున్నాం" అంటారు సుప్రియ.

### మరో సంస్థ కూడా

'డివైన్ రిలేషన్స్' అనే వెబ్‌సైట్ కూడా దీర్ఘకాలిక వ్యాధులతో పోరాడుతున్న వారికి, వాటినుంచి కోలుకున్న వారికి అన్ని విధాలుగా తగిన సహాయం అందిస్తున్నది. దీనికి ఓ తండ్రి బాధ నేపథ్యంగా నిలవడం గమనార్హం. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్- కలకత్తా పట్టభద్రుడైన వివేక్ శర్మ దీన్ని ప్రారంభించాడు. 2014లో వివేక్ ఐదేండ్ల కొడుకు అమోఘ్ మెదడులో రక్తస్రావమై చనిపోయాడు. దానికి కారణాలు తెలియదు. దాంతో ఆయన ముంబయిలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లల కుటుంబసభ్యులకు సాయం చేయడానికి, తమలాంటి వాళ్లు ఒకరినొకరు కలుసుకోవడానికి డివైన్ రిలేషన్స్ ప్రారంభించాడు. 2016లో అమోఘ్ పుట్టినరోజు నవంబర్ 4న డివైన్ రిలేషన్స్ పురుడు పోసుకుంది.

# బిర్యానీ లాంటి స్పైసీ ఫుడ్స్‌లో నిమ్మరసం పిండుకుంటున్నారా..

## ఆరోగ్యం దెబ్బతింటుందట జాగ్రత్త..!



సాధారణంగా నిమ్మకాయలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. ఒంట్లో వేడిని తగ్గించడానికి, డీహైడ్రేషన్‌కు గురైన బాడీని వెంటనే హైడ్రేట్ చేయడానికి నిమ్మరసాన్ని వినియోగిస్తుంటారు. పరగడుపునే నిమ్మరసంతో షర్బత్ చేసుకుని తాగితే కడుపులోని మలినాలు సులువుగా బయటికి పోతాయంటున్నారు. అదేవిధంగా కొన్ని రకాల ఆహార పదార్థాలకు కూడా నిమ్మ పులుపు తోడైతే ఆ ఆహారానికి కమ్మదనం వస్తుంది. కానీ, ఈ నిమ్మరసం కొన్ని రకాల ఆహార పదార్థాలతో కలిస్తే విషపూరితం అయ్యే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణుల చెబుతున్నారు. మరి నిమ్మరసంతో కలపకూడని ఆ పదార్థాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం..పాల ఉత్పత్తులతో నిమ్మరసాన్ని కలపగూడదు. ఏ రకమైన పాల ఉత్పత్తులతో కూడా నిమ్మకాయను కలిపి తీసుకోకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందంటున్నారు. పాలు, నిమ్మరసం ఒకేసారి తాగడం ఆరోగ్యానికి హానికరమని, దాంతో గుండెల్లో మంటగా అనిపించడం, వాంతులు అవడం లాంటి సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు.
అదేవిధంగా మసాలా వంటకాల్లో కూడా నిమ్మరసాన్ని ఉపయోగించడం మానుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. బిర్యానీలు, ఇతర మసాలా ఆహారాల్లో ఘాటును భరించడం కోసం, పుల్లని రుచి కోసం చాలా మంది నిమ్మరసాన్ని పిండుకుంటారు. కానీ దానివల్ల ఎసిడిటీ బారినపడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. ఎందుకంటే నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్ ఉండటమేగాక ఆ నిమ్మకాయ పిండుకోవడంవల్ల మసాలా ఘాటు తగ్గుతుంది. దాంతో అతిగా మసాలాను తీసుకుంటాం. ఇది ఎసిడిటీకి కారణమవుతుంది.
రెడ్ వైన్ తీసుకునేటప్పుడు కూడా నిమ్మకాయను ఏ రూపంలోనూ తీసుకోవద్దని నిపుణులు చెబుతున్నారు. నిమ్మ రసం వైన్ రుచిని, వాసనను చెడగొట్టడమేగాక ఆరోగ్యానికి హాని చేస్తుందంటున్నారు. పెరుగు, చల్ల లాంటి పాల ఉత్పత్తులతో కూడా నిమ్మరసం తీసుకోవడం మంచిది కాదంటున్నారు. ఆయుర్వేదం ప్రకారం పాల ఉత్పత్తులతో నిమ్మరసం జోడించడం ఆరోగ్యానికి హానికరమంటున్నారు. శరీరంలో ఎసిడిటీని కలిగిస్తుందని చెబుతున్నారు.

# వారసులకు ఆస్తులు ఇవ్వకపోయినా సరే..

# అప్పులు పంచొద్దు అంటే ఇలా చేయండి!



**మన పిల్లలు 'ఇది నాన్న ఇల్లు', 'ఇది నాన్న కారు'.. అని సగర్వంగా చెప్పుకోవాలే కానీ.. 'ఇది నాన్న బకాయిపడిన క్రెడిట్‌కార్డు బిల్లు', ' ఇది నాన్న ఎగ్గొట్టిన పర్సనల్ లోన్' అంటూ తిట్టుకునే పరిస్థితి ఉండకూడదు. మనం ఉన్నా లేకపోయినా, మన అప్పులు మనమే తీర్చేయాలి. అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలి.**

రాంబాబు మధ్యతరగతి జీవి. వనస్థలిపురంలో అద్దె ఫ్లాట్. బంజారాహిల్స్‌లో ఆఫీసు. భార్య గృహిణి. ఇద్దరు పిల్లల్ని చదివించాలి. ఇంటికి ఎంతోకొంత పంపాలి. ఆస్తులు కొనకున్నా, అప్పులు చేయకుండా బతికితే చాలనుకునే మనస్తత్వం. అంతలోనే తండ్రి మరణ వార్త. హుటాహుటిన ఊరికి వెళ్లాడు. అంత్యక్రియలు, దశదినకర్మ, అన్నదానాలకు ఉన్నంతలో ఖర్చు చేశాడు. తిరుగుప్రయాణానికి ఆన్‌లైన్‌లో టికెట్ బుక్ చేస్తూ ఉండగా.. ఇద్దరు అపరిచితులు ఇంటిముందు వాలారు. తాము ఫలానా బ్యాంకు క్రెడిట్‌కార్డు విభాగం ఉద్యోగులమని చెప్పారు. 'మీ నాన్నగారికి మా బ్యాంకు క్రెడిట్‌కార్డు ఉండేది. రెండేళ్ల నుంచీ అసలు, వడ్డీ బకాయి పడిపోయింది. ఆయన మరణించారు కాబట్టి, చెల్లించాల్సిన బాధ్యత మీదే' అని కాఫీ తాగుతూ తాపీగా చెప్పారు. కప్పులో చిక్కుకున్న ఈగ పరిస్థితి రాంబాబుది. అవుననలేదు. కాదనలేదు. అంత డబ్బు తానెక్కడి నుంచి తెస్తాడు? ఆస్తులమ్మేసి తీరుద్దామా అంటే.. పల్లెలోని కొంప కూడా సొంతం కాదు. వాటాలు వేసుకుని వదిలించుకోడానికి తోబుట్టువులు కూడా లేరు. భర్త కష్టం చూడలేని ఇల్లాలు కన్నీళ్లు పెట్టుకుంది. కన్నతల్లి మనసులోనే కుమిలిపోయింది. వెంకట్రావు ఉదాహరణ కూడా ఇలాంటిదే. జూదానికి అలవాటు పడిపోయిన తండ్రి కుటుంబాన్ని అప్పుల కుప్పల్లో వదిలేసి ఎక్కడికో వెళ్లిపోయాడు. రుణదాతలు, క్రెడిట్‌కార్డు కంపెనీవారు వెంకట్రావు ఇంటిమీద పడ్డారు. శాపనార్థాలు, హెచ్చరికలు, నోటీసులు.. ఆ ఒత్తిడికి ఆయనకు గుండెపోటు వచ్చినంత పనైంది.

### తీర్చాల్సిందేనా?

కన్నవారి అప్పులకు పిల్లలు ఎంత వరకు బాధ్యులు అనేది రకరకాల అంశాలపై ఆధారపడి ఉంటుంది. తండ్రి లేదా తల్లి పిల్లల అనుమతితోనో, పిల్లల పూచీకత్తుతోనో అప్పు చేసినట్టు ఆధారాలు ఉంటే మాత్రం పూర్తిగా బాధ్యత తీసుకోవాల్సిందే. స్వయంగా పిల్లలే సహ-రుణగ్రహీతలు అయినప్పుడు కూడా తప్పించుకోలేని పరిస్థితి. కొడుకులు, మనవళ్లు, మునిమనవళ్లు.. ఎవరికైనా ఇదే సూత్రం వర్తిస్తుంది. కానీ కొన్నిసార్లు 'అప్పులు తీరకపోతే పెద్దల ఆత్మ శాంతించదు. మీకు మంచి జరగదు. ఆ తర్వాత మీ ఇష్టం' అంటూ రుణదాతలు వారసుల్ని ఎమోషనల్‌గా దారికి తెచ్చుకుంటారు. దీంతో, బాధ్యత తీసుకుంటూ లిఖితపూర్వకంగా రాసిచ్చేస్తారు కొంతమంది. అదే కనుక జరిగితే, ఆరునూరైనా చెల్లించాల్సిందే. ఇంటినో, పొలాన్నో తాకట్టుపెట్టి తీసుకున్న రుణాలను తనఖా రుణాలు లేదా సెక్యూర్డ్ లోన్స్ అంటారు. నిర్ణీత వ్యవధిలో ఆ అప్పు తీరకపోతే.. కోర్టు జోక్యంతో జప్తు చేసి, వేలం వేసి బకాయిలను రాబట్టుకునే హక్కు బ్యాంకులకు, ఆర్థిక సంస్థలకు, వ్యక్తిగత రుణదాతలకూ ఉంటుంది.
అప్పు తీరగా మిగిలిన వేలం సొమ్మును చట్టపరమైన వారసులకు ఇచ్చేస్తారు. వారసులకు ఆస్తులు నిలుపుకొనే ఉద్దేశం ఉంటే.. సంబంధితులతో మాట్లాడి సెటిల్ చేసుకోవడమే మార్గం. ఏ పూచీకత్తులేని వ్యక్తిగత రుణాలు, క్రెడిట్‌కార్డు చెల్లింపుల విషయంలో మాత్రం వారసుల్ని వేధించడం అనైతికం. కాకపోతే, ఆ సంస్థలు కోర్టులను ఆశ్రయించినప్పుడు మాత్రం, విషయం న్యాయస్థాన పరిధిలోకి వెళ్తుంది. అంతిమ తీర్పును ఇరువర్గాలూ శిరసావహించాల్సి ఉంటుంది. ఆదాయపన్ను బకాయిలు మాత్రం చెల్లింపుదారు మరణంతో పూర్తిగా రద్దయిపోతాయని గత అనుభవాలు చెబుతున్నాయి.

### అప్పులకు బీమా

మనం లేకపోయినా మన జీవితబీమా సొమ్ముతో మన కుటుంబం నిశ్చింతగా బతికేయాలి. అప్పులేవైనా మిగిలి ఉంటే.. నయాపైసాతో సహా తీర్చేయగలగాలి. సాధ్యమైనంత ఎక్కువ మొత్తానికి టర్మ్ పాలసీ తీసుకున్నప్పుడే ఇదంతా సాధ్యం అవుతుంది. దాదాపు అన్ని బ్యాంకులూ గృహరుణంలాంటి పెద్ద అప్పులకు అనుబంధంగా వివిధ బీమా సంస్థల నుంచి ఆ రుణ మొత్తానికి సమానమైన టర్మ్ పాలసీ ఇప్పిస్తున్నాయి. దీనివల్ల, అనుకోని పరిస్థితులు ఎదురైనప్పుడు.. బీమా సొమ్మును లోన్ అకౌంట్‌కు జమ చేసుకుంటారు. ఫలితంగా కుటుంబానికి ఆర్థిక బాధ్యత ఉండదు, బ్యాంకు మీద బరువూ పడదు. అప్పు తీసుకునే సమయానికి ప్రీమియం మొత్తం బరువుగా అనిపించవచ్చు. అనవసరమేమో అన్న భావనా కలగవచ్చు. కానీ, ఈ నిర్ణయం దీర్ఘకాలంలో భరోసా ఇస్తుంది. 'ప్రతి రుణానికి ఒక టర్మ్ పాలసీ'.. సూత్రమూ అనుసరించదగినదే. ఏ కారణంతో అప్పు చేసినా సరే.. ఆ రుణ మొత్తానికి సమానంగా టర్మ్ పాలసీ తీసుకోవడం మంచి ఆర్థిక అలవాటు. దీనివల్ల వారసులు ఇబ్బంది పడరు. తీర్చగలిగే స్తోమత ఉంటే.. ఆస్తుల్ని తెగనమ్మి అయినా వదిలించుకునే అవకాశం ఉంటే.. రుణబంధాన్ని తెంచుకోవడమే న్యాయం, నైతికం. అదే సమయంలో.. తాను చేయని అప్పును నెత్తినేసుకుని భార్యాపిల్లల్ని వీధిపాలు చేయడమూ మంచిది కాదు. మన పెద్దల సంగతి ఎలా ఉన్నా.. మనమూ ఇలాంటి పెద్ద తప్పు చేయకూడదు. వీలైతే, ఎన్నోకొన్ని ఆస్తులు వదిలిపోవాలే కానీ, వారసుల్ని అప్పుల్లో ముంచేసి మన మానాన మనం అనంత లోకాలకు ప్రయాణం కాకూడదు. పిల్లల్ని ప్రేమించే ఏ కన్నవారూ ఇలా చేయరు.

మనం తీసుకునే జీవితబీమా.. మనం లేకపోయినా మన కుటుంబం నిశ్చింతగా బతకడానికే కాదు, మన అప్పులేవైనా ఉంటే.. తీర్చేయడానికి సరిపడా మొత్తాన్ని కవర్ చేయగలగాలి.

# వ్యాధి నిరోధక శక్తిని పెంచుకుందాం



కరోనా భయం రోజు రోజుకీ పెరిగిపోతోంది. ఒక్క తుమ్ము వినిపిస్తే చాలు. ఆ తుమ్మును తుమ్మిన వాళ్లు భయం భయంగా చుట్టూ చూస్తున్నారు. 'ఇది కరోనా తుమ్ము కాదు' అని చెప్పాలని ఉన్నా ఆ మాట గొంతులోనే మింగేయాల్సి వస్తోంది. తమను నేరస్థులుగా చూస్తున్న పొరుగువారి చూపులు ఆ తుమ్ము తుమ్మిన వారిని రోజులపాటు వెంటాడుతూనే ఉంటున్నాయి. తుమ్మును విన్నవాళ్లు, పదడుగులు కాదు ఇరవై అడుగుల దూరాన ఉన్నా సరే... పక్కన అణుబాంబు పేలినట్లు భయకంపితులవుతున్నారు. ఆ క్షణంలోనే ఒక అదృశ్య శక్తి ఏదో వచ్చి, ఇతరులెవ్వరికీ కనిపించని రక్షణ వలయాన్ని తమ చుట్టూ ఏర్పాటు చేస్తే బావుణ్నని దేవుళ్లకు దణ్నాలు పెట్టుకుంటున్నారు. భయం మనిషిని భయకంపితులను చేయడానికి కాదు, జాగ్రత్తలు పాటించడం కోసమే భయం ఉండాలి. దేహంలో వ్యాధి నిరోధకశక్తిని పెంచుకోగలిగితే... అదే మనకు మనంగా ఏర్పరుచుకునే ఒక రక్షణ వలయం. గ్రీన్ టీ, బ్లాక్ టీలు దేహంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచడానికి దోహదం చేస్తాయి. వీటిలో ఉండే పాలీఫెనోల్స్, ఫ్లేవనాయిడ్స్, యాంటీ ఆక్సిడెంట్‌లు దేహంలోని ఫ్రీ రాడికల్స్(ఈ ఫ్రీరాడికల్స్ దేహంలోని ఆరోగ్యకరమైన కణాలను నశింపచేస్తుంటాయి)ను నియంత్రిస్తాయి. క్యాబేజ్, పాలకూర, ఇతర ఆకు కూరల్లో 'ఏ.సి, ఈ' విటమిన్‌లతోపాటు ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్‌లు కూడా ఉంటాయి. ఇవన్నీ దేహంలో వ్యాధినిరోధక శక్తిని పెంచేవే. కాబట్టి వీటిని సమృద్ధిగా తీసుకోవాలి. వండే ముందు ఆకు కూరలను వేడినీటిలో ముంచి కడగడం మంచిది. డ్రై ఫ్రూట్స్, నట్స్‌లో విటమిన్‌లు, ఖనిజలవణాలుంటాయి. ఇవి దేహ నిర్మాణానికి దోహదం చేస్తాయి. సహజమైన చక్కెరలు, ప్రొటీన్‌లు దేహానికి శక్తినిస్తాయి. స్వచ్ఛమైన పుల్లటి పెరుగు కూడా దేహంలో ఇమ్యూనిటీని పెంచుతుంది. మన ఆహారంలో ఉపయోగించే పసుపు, ఆవాలు, ఇంగువ, ధనియాలు, మెంతులు, లవంగాలు, మిరియాలు, దాల్చిన చెక్క, వెల్లుల్లి, అల్లం, కరివేపాకు మంచి ఔషధాలు. ఇవి దేహంలో నిల్వ చేరిన వ్యర్థాలను, విషాలను విసర్జింపచేస్తాయి. కాబట్టి దేహం ఎప్పటికప్పుడు పరిశుభ్రమవుతుంటుంది. దాంతో వ్యాధి నిరోధకత కూడా సమర్థంగా పని చేస్తుంది. కాబట్టి రోజూ ఆహారంలో ఇవి ఉండేలా చూసుకోవాలి. కరోనా భయంతో మాంసాహారం మీద భయం పట్టుకున్న మాట వాస్తవమే. కానీ ఆరోగ్యకరంగా వండిన మాంసాహారాన్ని తినవచ్చు. మాంసాహారంలో ఉండే ప్రొటీన్‌లు, జింక్, ఐరన్, ఒమేగా-3 తోపాటు ఇతర పోషకాలు దేహానికి అవసరం. మాంసాహారంలో ఔషధగుణాలున్న సుగంధద్రవ్యాలను వాడడం మంచిది. ఈ జాగ్రత్తలన్నీ దేహాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకోవడానికే. దేహం ఆరోగ్యంగా ఉన్నంత కాలం బయటి నుంచి ఎదురయ్యే అనేక వైరస్‌లకు వ్యతిరేకంగా తనంతట తానే పోరాడేశక్తిని కలిగి ఉంటుంది.

## 200 మంది అయ్యప్ప స్వామి

# భక్తులకు బిక్ష ఏర్పాటు

**- పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి...**



**కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి గుడి సమీపంలో 200 మంది అయ్యప్ప స్వామి భక్తులకు జిల్లా వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షుడు, పేరం సత్యనారాయణరెడ్డి, బిక్ష ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ శుక్రవారం నాడు పాల్గొన్నారు. అనంతరం జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, భక్తులు కలిసి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి సంయుక్తంగా కలిసి అయ్యప్ప స్వామి భక్తులకు బిక్షను వడ్డించారు. అయ్యప్ప స్వాములు, బిక్షదాత సుఖీభవ, అని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మొబ్బు శివరామిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, జయ నాయక్, అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశైలంలో ప్రొటెక్షన్ వాచర్పై ఎలుగుబంటి దాడి

**శ్రీశైలం** శ్రీశైలం సమీపంలోని ఇష్టకామేశ్వరి మార్గంలో ప్రొటెక్షన్ వాచర్ వెంకటేష్పై ఎలుగుబంటి దాడి చేసింది. దీంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ఇష్టకామేశ్వరి వద్ద విధులను పూర్తి చేసుకొని సున్నిపెంటకు వెళ్తున్న క్రమంలో వెంకటేష్పై ఒక్కసారిగా ఎలుగుబంటి దాడి చేసి అడవిలోకి వెళ్లిపోయింది. కొద్దిసేపటికి తేరుకున్న బాధితుడు వెంకటేష్ మోటార్ సైకిల్ సహాయంతో రోడ్డు మార్గంలో ఉన్న ప్రొటెక్షన్ సెంటర్ వద్దకు చేరుకున్నారు. తీవ్ర గాయలతో ఉన్న వెంకటేష్ను అటవీశాఖ అధికారులు వైద్యులు హుటాహుటిన సుండిపెంట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే వెంకటేష్కు మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు.

# నడిరోడ్డు మీద బ్రాందీ షాపు

**- తాగుబోతుల హల్ చల్ తో స్థానికులకు ఇబ్బందులు**




**సికింద్రాబాద్** బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి కంటోన్మెంట్, సెంటర్ పాయింట్ వద్ద రోడ్డుపై ఒక కంటినర్ లో వైన్ షాపు నడుపుతున్నరు, సాయంత్రం కాగానే మందుబాబులు నడిరోడ్డుపై హల్ చల్ చేస్తున్నారు. స్థానికులు బోయిన్ పల్లి పోలీసులకు, ఎక్సైజ్ సిబ్బందికి ఎన్నిసార్లు కంప్లైంట్ చేసిన ఫలితం లేకుండా పోతుంది. వైన్స్ కు ఆనుకొని అతి పెద్దదైన నాలా కూడా ప్రమాదకరంగా ఉందని తాగుబోతులు అందులో పడి చనిపోతే బాధ్యలు ఎవరని అంటున్నారు, ఆప్కార్ అధికారులు స్పందించి వైన్స్ యాజమాన్యాన్ని విచారించగా అనుమతులు లేకుండా ఈ వైన్స్ నడిపిస్తున్నారని వారికి షోకాస్ నోటీసులు అందజేసిన ఫలితం లేకుండా పోయిందని స్థానికులు అంటున్నారు ఉన్నత అధికారుల అండతో ఈ వైన్స్ నడిపిస్తున్నారని, వెంటనే పై అధికారులు చొరవ చూపించి ఇక్కడి నుంచి ఈ వైన్స్ తొలగించాలని స్థానికులు కోరుకుంటున్నారు

# భారీ ఎత్తున మాదకద్రవ్యాలు స్వాధీనం

**సంగారెడ్డి** గుట్టుచప్పుడు కాకుండా మత్తుమందు, మాదకద్రవ్యాలను తయారు చేస్తూ విక్రయిస్తున్న ముఠాను ఎస్ ఓటీ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 3కోట్ల రూపాయల విలువైన 14కేజీలల్ప్రాజోలం ను స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ రూపేష్ అన్నారు.
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం శివానగర్ కొడకంచి శివారు ప్రాంతంలో డ్రగ్స్ తయారు చేస్తున్న ప్రాంతాన్ని ఎస్ ఓ టి పోలీసులు. గుర్తించారు గత 6నెలలుగా గుట్టు చప్పుడు కాకుండా ఆల్ఫా జోలం, హెరైన్, కోకైన్, పలు రకాల డ్రగ్స్ ను తయారు చేస్తున్నట్లుగా పోలీసులకు విశ్వసనీయ సమాచారం. దీంతో ఎస్ ఓ టి పోలీసులు అక్రమంగా డ్రగ్స్ తయారుచేస్తున్న ప్రాంతంపై నిఘా పెట్టారు. అదునుచూసుకున్న పోలీసులు డ్రగ్ తయారీ కేంద్రంపై చాకచక్యంగా వ్యవహరించి 14 కిలోల ఆల్ప్రా జోలం ను స్వాధీనం చేసుకున్నారు. కాగా ఓ బిఆర్ఎస్ జిల్లా నేత కనుసన్నల్లో ఈ డ్రగ్స్ వ్యాపారం జరుగుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డ్రగ్ తయారి కేంద్రం వద్ద ఐదుగురు నిందుతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## కేసీఆర్ పరామర్శించిన

# జానారెడ్డి



**హైదరాబాద్** మాజీ సీఎం కేసీఆర్ ను మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి శుక్రవారం యశోద ఆసుపత్రిలో పరామర్శించారు. అయన వెంట అయన కుమారుడు, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయ్ వీర్ రెడ్డి వున్నారు.

# కన్న కొడుకే కాలయముడు

**- బండరాయితో తలపై మోది తండ్రి హత్య**

**పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని పూసాల గ్రామంలో తీగల నరసయ్య అనే వృద్ధుని కుమారుడు తీగల రాజేశం బండరాయితో తలపై మోదడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పూసాలలోని ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యం ఆరబెట్టుటకు వచ్చిన నరసయ్యను కుమారుడు రాజేశం హత్య చేశాడు.

మృతుడు నరసయ్య స్వగ్రామం జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామం. పూసాల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా మృతుడి కోడలు అంజలి మాట్లాడుతూ... వరి ధాన్యాన్ని ఆరబెట్టడం నరసయ్య ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు రావడంతో కుమారుడు రాజేశంతో స్వల్ప వాగ్వాదం జరిగిందని, ఆవేశంలో తీగల రాజేశం రాయితో తలపై మోదడంతో నరసయ్య అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు.

# శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.. ఇవాళ ఉదయం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో మహారాష్ట్ర మంత్రి సుధీర్ ముంగంటిర్, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, సినీ నటి సంగీత కుటు సభ్యులు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు..

# శ్రీవారి సేవలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి..

తిరుమల :
తిరుమల శ్రీవారిని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు.. ఇవాళ ఉదయం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

# శ్రీవారి ఆలయంలో మాపట్ల ఎవరూ అసభ్యంగా ప్రవర్తించలేదు

**తిరుమల** శ్రీవాణి టికెట్ కొని శ్రీవాణి దర్శనం చేసుకున్న తమకు స్వామివారి దర్శనం చాలా బాగా జరిగిందని హైదరాబాద్ కు చెందిన భక్తుడు రవికుమార్ దంపతులు స్పష్టం చేశారు. దర్శనం అనంతరం స్వామి వారిని చూస్తూ వెనక్కు నడుచుకుంటూ తన్మయత్వంలో అక్కడే ఆగిపోయిన సమయంలో అక్కడి సిబ్బంది వేగంగా వెళ్లాలని తమకు గట్టిగా చెప్పారేకానీ అసభ్యంగా ప్రవర్తించలేదని వారు చెప్పారు. ఈ విషయాన్ని మీడియా, సోషల్ మీడియా వక్రీకరించి టీటీడీ మీద బురద చల్లేలా ప్రచారం చేయడం తమకు బాధ కలిగించిందని వారు చెప్పారు. ఈ మేరకు శుక్రవారం వారు ఒక వీడియోను పోస్ట్ చేశారు..

**ఇందులో ఏముందంటే** మేము శ్రీవాణి టికెట్ మీద దర్శనానికి వచ్చాము తిరుమలలో వసతి దర్శనం అన్నీ బాగా అయ్యాయి దర్శనం తరువాత స్వామిని చూస్తూ వెనక్కు వస్తూ తన్మయత్వంతో అక్కడే నిలబడిపోయాము. ఆ సమయంలో అక్కడి సిబ్బంది మాతో గట్టిగా మాట్లాడారు. దాంతో మేం కొంత బాధపడి వాస్తవాలు టీటీడీ ఉన్నతాధికారుల దృష్టికి వెళితే సమస్యలు ఏమైనా ఉంటే సరి చేసుకుంటారనే ఉద్దేశంతో మీడియాతో మాట్లాడాము. దీన్ని కొందరు లేనివి ఉన్నట్లుగా వారి రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకునేలా ట్రోల్ చేయడం బాధాకరం. ఇప్పటికి మేము నాలుగు సార్లు శ్రీవాణి దర్శనానికి వచ్చాము. ఎలాంటి ఇబ్బంది కలగలేదు. మమ్మల్ని అడ్డుపెట్టుకుని టీటీడీ మీద బురద చల్లడం మాకు చాలా బాధ కలిగించింది.

# పదేళ్లలో గుడ్డి గుర్రాల పళ్ళు తోమారా?

**- అధికారం పోయిందని అక్కసుతో మాట్లాడడం సరికాదు**

**- జగిత్యాల ఎమ్మెల్యే చౌకబారు విమర్శలు మానుకోవాలి**

**- మహిళా కాంగ్రెస్ జిల్లాఅధ్యక్షురాలు విజయలక్ష్మి ధ్వజం**



**జగిత్యాల** అధికారం పోయిందనే అక్కసుతో బి ఆర్ ఎస్ కు చెందిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేసిన చౌకబారు విమర్శలు మానుకోవాలని, పదేళ్లు అధికారంలో ఉండి గుడ్డి గుర్రాల పళ్ళు తోమారా అని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శుక్రవారం విజయలక్ష్మి మాట్లాడుతూ రాయికల్ ప్రెస్ మీట్ లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పై, కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన విమర్శలను మహిళా కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నమ్మన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో అవినీతి పాలనతో అధికారం చెలయించిన బీఅర్ఎస్ పార్టీలో వణుకు మొదలైందని ఎమ్మెల్యే సంజయ్ మాటలు వింటే స్పష్టం అవుతొందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమని గుర్తుంచుకోవాలన్నారు. రైతు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఐదేళ్లు పాలనా సాగుతుందని గమనించాలని ఆమే హితవు పలికారు. 2004-2014 వరకు ఇచ్చిన ఇందిరమ్మ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, గాలిలో మేడలతో ప్రజలు బీఅర్ఎస్ పాలనపై విసుగు చెందరన్నారు. 2014-2023 వరకు మీ ప్రభుత్వం ఎన్ని ఇల్లు మంజూరు చేసిందో ప్రజలకు సమాధానం చెప్పాలని విజయలక్ష్మి ఎమ్మెల్యే కు సవాల్ విసిరారు. ఇప్పుడు కట్టిన 4 వేల ఇళ్ల ప్రాజెక్ట్ రూపాకల్పనా చేసింది కాంగ్రెస్ పార్టీ, జీవన్ రెడ్డి అని, ప్రస్తుతం కట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్ల శంకుస్థాపన ఎమ్మెల్యే గా జీవన్ రెడ్డి హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపట్టి 24 గంటలు గడవక ముందే కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఎప్పుడు ఇస్తారని మాట్లాడ్డం, ఆరు గ్యారంటీ లు అమలు ఎదని ప్రశ్నించడం ఎమ్మెల్యే రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని విజయలక్ష్మి పేర్కొన్నారు. కల్లాల్లో తుఫాన్ కారణంగా వడ్లు అమ్ముడుపోక రైతులు ఇబ్బందులు పడుతుంటే, గతంలో తరుగు పేరుతో దోపిడీకి రైతంగం గురైతే అధికారంలో ఉండి మిల్లర్ల దోపిడీ అడ్డుకోలేని వ్యక్తి రైతు ప్రభుత్వం, రైతు పక్షపాతిగా ఉన్న జీవన్ రెడ్డిని ప్రశ్నించడం విడ్డురంగా ఉందన్నారు. తరుగు పేరుతో దోపిడీ చేసిన ప్రభుత్వంకు, ప్రభుత్వం లో ప్రతినిధిగా ఉన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు, బోనస్ గురించి గాని, మద్దతు ధర గురించి గాని, కౌలు, రైతులకు ఇచ్చే పెట్టుబడి సాయం గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందన్నారు. ప్రభుత్వం పై ఇప్పటినుంచే విషం చిమ్మడం మానుకోవాలని, జీవన్ రెడ్డి పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే తీరుపై విజయలక్ష్మి మండిపడ్డారు.

# ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రెండోవసారి మాడవేణి సునీల్ ఎన్నిక

**కోరుట్ల** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 69వ జాతీయ మహాసభలు ఢిల్లీలో నిర్వహించారు..ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ మేరకు కోరుట్ల పట్టణానికి చెందిన మాడవేణి సునీల్ ను తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమాకం చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ విద్యార్థులందరినీ దేశభక్తి వైపు జాతీయత భావం వైపు నడిపిస్తానని అదేవిధంగా విద్యారంగ సమస్యలపై పరిష్కారం దిశగా ఉద్యమిస్తానని ఆయన తెలిపారు. తన నియమకం సహకరించిన రాష్ట్ర శాఖకు సునీల్ ధన్యవాదాలు



# నా ఒత్తిడితోనే రేవంత్ గెలిచాడు

**- విశాఖలో పవన్ కు పనేముంది**

**- నేనులేకపోతే విశాఖ స్టీల్ ప్రైవేటు పరమయ్యేది - కే ఏ పాల్**

**విశాఖపట్నం** రేవంత్ రెడ్డి గెలుపుపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంలు మార్చకుండా తాను చీఫ్ ఎలక్షన్ కమిషన్ పై ఒత్తిడి తేవడం వల్లే రేవంత్ రెడ్డి గెలిచాడని పేర్కొన్నారు. అంజనీ కుమార్ ఈవీఎంలు మార్చుకుండా స్ట్రిక్ట్ గా వ్యవహరించాడని, అందుకే ఆయ నను సస్పెండ్ చేశారని ఆరోపించారు. మాజీ డీజీపీ అంజనీ కుమార్ లాంటి వ్యక్తుల్ని కాపాడుకోవా ల్సిన అవసరం రేవంత్ రెడ్డిపై ఉందన్నారు. అంజనీ కుమార్ ని రేవంత్ చీఫ్ అడ్వైజర్ గా నియమిం చుకుంటే బాగుంటుందని సలహా ఇచ్చారు. కాంగ్రెస్ గెలుస్తుందని గతంలో తాను చెప్పానని వెల్లడిం చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అవుతుందని అనుకున్నారని, తెలంగాణలో జనసేనాకు నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ కు విశాఖలో ఏమి పని అని ప్రశ్నించారు. దొంగల్ని, ప్యాకేజి స్టార్ లను నమ్మొద్దని పిలుపునిచ్చారు. మన ప్రాంతం వచ్చి, మన భూములను దోచుకుంటున్నారని, తాను లేకపోతే స్టీల్ ప్లాంట్ మొత్తాన్ని అమ్మేసేవారని పేర్కొన్నారు.

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**- పదేళ్ల పాలనలో అనేక అభివృద్ధి పనులు చేశా**

**- నిస్వార్ధంగా, నిజాయితీగా, నిబద్ధతతో పని చేశా**

**- హనుమకొండను ఆదర్శంగా తీర్చిదిద్దా**


**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్**



**వరంగల్** బాల సముద్రంలోని హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005లో ఉద్యమ నేత కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, అప్పటి పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ ప్రోద్బలంతో టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు టిఆర్ఎస్ నుండి బిఆర్ఎస్ వరకు ఏ పని అప్పజెప్పినా బాధ్యతాయుతంగా చేశానని అన్నారు. కార్పొరేటర్ గా పోటీ చేయమని ఆదేశిస్తే 37వ డివిజన్ నుండి కార్పొరేటర్ గా గెలిచానని, తదుపరి నగర అధ్యక్షుడిగా పని చేశానని నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాడానని తెలిపారు. తెలంగాణ 2009 ఉద్యమ సమయంలో ఏకైక ఎమ్మెల్యేగా గెలుపొందానని అన్నారు. 2009లో ఆనాటి ఉద్యమ సమయంలో తెలంగాణను సాధించడమే ధ్యేయంగా ఆర్నిశలు కృషి చేసానని, రాస్తారోకోలు, ధర్నాలు, అనేక నిరసన కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా ఉద్యమ సమయంలో పనిచేసిన ఉద్యమకారులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. స్వరాష్ట్రం కోసం రాజీనామా చేసి గెలుపొందానని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014, 2018లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వస్తే అనేక పెండింగ్ లో ఉన్నటువంటి పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఉన్నత పదవులు ఇచ్చినప్పటికిని ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేశానని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అధికారపక్షంలో ఉన్నప్పుడు నాయకులను గౌరవిస్తూ పనులు చేయించడం జరిగిందన్నారు. గుడిసె వాసుల కోసం వామపక్షాలతో కలిసి పోరాడానని, వారిని పిలిచి గౌరవించి, సన్మానించడం జరిగిందన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఉన్నవారికీ అనేక సంక్షేమ ఫలాలు దళిత బంధు, బీసీ బందు, మైనారిటీ బందు ఇవే కాకుండా అనేకమంది లబ్ధిదారులకు చేయూతనిచ్చే విధంగా సంక్షేమ పథకాలను అందించానని తెలిపారు. నగరాభివృద్దే ధ్యేయంగా పెట్టుకొని, నిస్వార్ధంగా, నిజాయితీగా, నిబద్ధతతో పనిచేశానన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఎన్నికైన రేవంత్ రెడ్డిని, మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన కొండా సురేఖ, సీతక్కలను, పశ్చిమ నియోజకవర్గంలో గెలిచిన నాయిని రాజేందర్ రెడ్డికి, ఎమ్మెల్యేలుగా గెలిచిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పదేళ్ల హయాంలో వివిధ విభాగాల నుండి అనేక నిధులను తీసుకురావడం జరిగిందన్నారు. మున్సిపల్, టూరిజం, ఆర్అండ్ బి, బిసి వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, రెవిన్యూ ఇలా చాలా రకాలుగా కొన్ని వేల కోట్లు తీసుకువచ్చి అభివృద్ధి చేశానని అన్నారు. గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి అభివృద్ధిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో చేశానన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేసినటువంటి కార్యకర్తలకు, బూతు కెప్టెన్లకు, హౌస్ కెప్టెన్లకు, డివిజన్ అధ్యక్షులకు, ఇన్చార్జిలకు, కార్పోరేటర్లకు, ముఖ్య నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని

# అభినందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల** నూతనంగా తెలంగాణా ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన అనుముల రేవంత్ రెడ్డిని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అభినందించారు.

శుక్రవారం హైదరా బాద్ లోముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన జీవన్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి ని కలిసిన వారిలో ఎమ్మెల్సీ తోపాటు బాలక్రిష్ణ రెడ్డి ఉన్నారు.

# తొలి ప్రజాదర్బార్..

సీఎం వెల్లడించారు.ప్రగతి భవన్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, తెలంగాణ కుటంబసభ్యులు ఎప్పుడు రావాలన్నా వచ్చి సమస్యలు చెప్పుకోవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో మీ ఆలోచనను మిళితం చేస్తానని మీ అభిమాన నాయకుడిగా, మీ రేవంతన్నగా మీ మాట నిలబెడతానని భరోసా ఇచ్చారు. తెలంగాణ రైతాంగం, నిరుద్యోగుల కోసం ప్రభుత్వం పనిచేస్తుందని ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందన్నారు. కాగా, ఈ దర్బారులో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మిగతా మంత్రులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ తొలి అడుగు అని కాంగ్రెస్ సర్కారు పేర్కొంది.

### తొలి రోజు పోటెత్తిన జనం

తెలంగాణ ప్రజా భవన్ కు తొలి రోజు ఉదయం నుంచే జనం పోటెత్తారు. ఈ క్రమంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. 'ప్రజా భవన్'లో మీకోసం గేట్లు తెరిచే ఉంటాయి. మీ అర్జీలతో రండి. నేను పరిష్కరిస్తాను' సీఎం రేవంత్ రెడ్డి పిలుపుతో జనం తరలివచ్చారు. ఆయనకు తమ సమస్యలు విన్నవించారు. ఎక్కువగా భూమికి సంబంధించిన సమస్యలే వచ్చినట్లుగా తెలుస్తోంది. కొందరు పింఛన్లు కావాలని, ఇంకొందరు రెవెన్యూ సమస్యలను సీఎంకు విన్నవించారు. కాగా, సీఎం ప్రజా దర్బార్ పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నేరుగా సీఎంనే కలిసి అర్జీలు సమర్పించే అవకాశం రావడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతకు ముందు ఎన్టీఆర్, చంద్రబాబు ఇలా ప్రజాదర్బార్ నిర్వహించే వారని గుర్తు చేసుకున్నారు.

### ప్రతి శుక్రవారం 'ప్రజాదర్బార్'

ప్రజా భవన్ లో వారానికోసారి ప్రజా దర్బార్ నిర్వహించే అవకాశముంది. ప్రతి శుక్రవారం ప్రజల కోసం ప్రజా భవన్ తెరిచే ఉంటుంది. ఆ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వారి అర్జీలను స్వీకరిస్తారని తెలుస్తోంది. మిగతా రోజుల్లో అధికారులు వాటిని స్వీకరించి పరిష్కారం సూచించే అవకాశముంటుంది. రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో అందుబాటులో లేని రోజుల్లో సీఎస్, లేదా ఇతర అధికారులు ఈ కార్యక్రమాన్ని కొనసాగించే అవకాశముంది.

# టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రాపై బహిష్కరణ వేటు

మొయిత్రాపై ప్రహ్లాద్ జోషీ ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. పార్లమెంటు ఎథిక్స్ కమిటీ ఇచ్చిన నివేదికపై అధ్యయనం చేసేందుకు తమకు కొంత సమయం ఇవ్వాలని పేర్కొన్నాయి. నివేదికపై ఓటింగ్‌కు ముందు దానిపై సభలో చర్చ జరపాలని టీఎంసీ సహా మిగితా ప్రతిపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు.దీంతో ఎథిక్స్ కమిటీ నివేదికపై చర్చించేందుకు స్పీకర్ ఓం బిర్లా కొద్దిసేపు అనుమతి ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీవేడీ చర్చ కొనసాగింది. ఈ చర్చలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని మహువా మొయిత్రా చేసిన విజ్ఞప్తిని స్పీకర్ ఓం బిర్లా నిరాకరించారు. ఆ తర్వాత మూజువాణీ ఓటింగ్ ద్వారా ఎథిక్స్ కమిటీ నివేదికను లోక్‌సభ ఆమోదించింది. అనంతరం మహువా మొయిత్రాను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన స్పీకర్ ఓం బిర్లా సభను డిసెంబరు 11 వ తేదీకి వాయిదా వేశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ ఓటింగ్ సమయంలో ప్రతిపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. అయితే తనను లోక్‌సభ నుంచి బహిష్కరిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని మహువా మొయిత్రా తీవ్రంగా వ్యతిరేకించారు. పార్లమెంటు ఎథిక్స్ కమిటీ అన్ని నిబంధనలను ఉల్లంఘించిందని ఆమె ఆరోపించారు. తమను అణగదొక్కేందుకు ఎథిక్స్ కమిటీని ఆయుధంగా ఉపయోగించుకుంటున్నారని తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం ఇద్దరు వ్యక్తులు చెప్పిన వ్యాఖ్యలను నమ్మి తనను దోషిగా తేల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక త్వరలోనే తమ ఇంటికి సీబీఐని పంపించి తనను వేధిస్తారేమో అని మహువా మొయిత్రా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. లోక్‌సభలో ప్రశ్నలు అడిగేందుకు బిజినెస్‌మెన్ హీరానందాని నుంచి మహువా మొయిత్రా డబ్బు, ఖరీదైన బహుమతులు తీసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతోపాటు ఆమె తన పార్లమెంట్ లాగిన్ వివరాలను దుబాయ్ నుంచి ఓపెన్ చేశారని ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన పార్లమెంట్ ఎథిక్స్ కమిటీ మహువా మొయిత్రాతో పాటు ఆమెపై ఫిర్యాదు చేసిన బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబే, లాయర్ జై అనంత్ దెహద్రాయ్‌ని విచారణ జరిపింది. ఆ తర్వాత 500 పేజీలతో కూడిన నివేదికను రూపొందించింది. మహువా ప్రవర్తన, సభా ధిక్కరణకు పాల్పడ్డారని ఎథిక్స్ కమిటీ గుర్తించింది.

# సీఈవోకు చంద్రబాబు లేఖ

చేస్తున్నారు. ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారు. మేము లేవనెత్తిన అభ్యంతరాలపై ఇప్పటికీ దృష్టి పెట్టలేదు. ఓట్లను తొలగించాలంటే కచ్చితమైన ఆధారాలు చూపించాలి. ఎలాంటి విచారణ లేకుండా ఇష్టం వచ్చినట్లు ఓట్లను తొలగిస్తున్నారు. ఓట్ల అవకతవకల విషయంలో ఈసీ ప్రత్యేక దృష్టి సారించాలి. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలి.' అని లేఖలో పేర్కొన్నారు.

### అభ్యంతరాలపై చర్యలేవీ.?

రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్ 1960 ప్రకారం ఓట్లను ఇంటి నెంబర్ల ప్రకారం ఉండేలా చూడాలని, కానీ నేటికీ దీనికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోలేదని చంద్రబాబు తెలిపారు. అధికార పార్టీకి అనుకూలంగా ఇష్టానుసారంగా ప్రతిపక్షాల ఓట్లు తొలగిస్తున్నారని ఈసీ దృష్టికి తెచ్చారు. ఓటుపై అభ్యంతరాలు లేవనెత్తి ఓట్లను తొలగించాలని కోరుతున్న వారు కచ్చితంగా ఆధారాలు చూపించాలన్నారు. అయితే, కొన్ని నియోజకవర్గాల్లో ఎలాంటి విచారణ చేయకుండానే తెల్ల పేపర్ పై పేర్లు రాసిస్తే ఓట్లను తొలగిస్తున్నారని లేఖలో ప్రస్తావించారు. ఓట్ల మార్పులు, చేర్పులకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక రివిజన్ సమ్మరీ సందర్భంగా చాలా స్పష్టమైన ఆదేశాలిచ్చిందని చెప్పారు. డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ ప్రకటించి నెల రోజులవుతున్నా తమ అభ్యంతరాలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. వీటన్నింటిపైనా దృష్టి సారించాలని, ఓట్లలో అవకతవకలు లేకుండా చూడాలని చంద్రబాబు సీఈవోను లేఖలో కోరారు.

# అసెంబ్లీ సమావేశం బైకాట్

అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కారు స్టీరింగ్ ఎంఐఎంకి ఇచ్చిన లెక్కనే.. కాంగ్రెస్ కూడా భయపడి తమ చెయ్యిని కూడా ఎంఐఎం చేతికి ఇస్తుందని రాజాసింగ్ తెలిపారు. ఎందరో సీనియర్లు ఉన్న ఆయనే ఎందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఉన్న, బీఆర్ఎస్ ఉన్న, టీడీపీ ఉన్న రేపు బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన వాళ్ళు కాళ్లు మొక్కి నెత్తి మీద కూర్చోడానికి ప్రయత్నిస్తారని ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డిని ఆర్ఎస్ఎస్ మనిషి, టిల్లు అని అన్న వ్యక్తి అక్బరుద్దీన్ అని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కూడా ఎంఐఎందే రాజ్యం నడుస్తుందని రాజాసింగ్ విమర్శించారు. రాజాసింగ్ 2018 ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా ఆయన ప్రొటెమ్ స్పీకర్ వద్ద ప్రమాణ స్వీకారం చేయలేదు. అప్పట్లో ప్రొటెమ్ స్పీకర్‌గా ఎంఐఎం ఎమ్మెల్యే ముంతాజ్ ఖాన్ వ్యవహరించగా దేశం, ధర్మం పట్ల గౌరవం లేని పార్టీకి ఇచ్చారని ఆరోపించారు.దీంతో ముంతాజ్ ఖాన్ సమక్షంలో కాకుండా పూర్తి స్థాయి స్పీకర్‌గా పోచారం శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాతే స్పీకర్ ఛాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. శనివారమే స్పీకర్ ఎన్నిక జరగనుంది. కాంగ్రెస్ పార్టకి చెందిన వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ను ఎన్నుకోనున్నారు. ఆయన ఎన్నికలయిన తర్వాత బీజేపీ సభ్యులు ఆయన సమక్షంలో ప్రమాణం చేసే అవకాశం ఉంది. ఇటీవలి ఎన్నికల్లో బీజేపీ ఎనిమిది చోట్ల విజయం సాధించింది. రాజాసింగ్ మూడో సారి ఎమ్మెల్యేగా గెలిచారు. మిగిలిన వాళ్లు అందరిలో ఒకరిద్దరు తప్ప అందరూ కొత్త వారే. నిర్మల్ మహేశ్వర్ రెడ్డి గతంలో పీఆర్పీ తరపున గెలిచారు.. ఇప్పుడు బీజేపీ తరపున గెలిచారు. మిగిలిన ఎమ్మెల్యేలు కొత్తవారు. బీజేపీ శాసనసభాపక్ష నేతగా రాజాసింగ్ ఉంటారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. రాజాసింగ్ వివాదాస్పద నేత. ఆయనపై గతంలో బీజేపీ హైకమాండ్ సస్పెన్షన్ వేటు వేసింది. ఎన్నికల్లో పోటీ చేసేందుకు టిక్కెట్ ఖరారు చేసిన రోజే తొలగించింది. ఆయన మళ్లీ గెలిచారు. ఆయనకు పదవి ఇస్తారో లేదో స్పష్టత లేదు కానీ ఆయనే బీజేపీ తరపున విధాన నిర్ణయాలు ప్రకటిస్తున్నారు.

# కేసీఆర్ తుంటి మార్పిడి సర్జరీ సక్సెస్

యశోద హాస్పిటల్‌లో ఉండి కేసీఆర్ ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు డాక్టర్లను అడిగి తెలుసుకుంటున్నారు.

### ఫాంహౌస్ లో జారిపడిన కేసీఆర్..

మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లిలోని ఫాంహౌస్ లో బాత్‌రూమ్‌లో కాలు జారిపడిపోయారు. దాంతో కేసీఆర్ నడుము భాగాన లైట్ క్రాక్ వచ్చినట్టు వైద్యులు చెబుతున్నారు. ఘటన జరిగిన వెంటనే ఆయన్ని హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయనకు యశోద వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అర్థరాత్రి రెండున్నర గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన తర్వాత సీఎం కేసీఆర్ ప్రగతి భవన్ విడిచిపెట్టి నేరుగా ఫామ్‌హౌస్ చేరుకున్నారు. అప్పటి నుంచి అక్కడే ఉంటున్నారు. ఈ మధ్య కాలంలో చాలా మంది ప్రజలు, పార్టీ నాయకులు ఆయనతో సమావేశమవుతున్నారు. త్వరలోనే మంచిరోజులు వస్తాయని వారికి భరోసా ఇస్తున్నారు. గురువారం నాడు ఎర్రవల్లి లోని కేసీఆర్ నివాసం జన సందోహంతో నిండిపోయింది. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నేతలు, మేధావులు, కవులు, కళాకారులు, మహిళలు, యువకులు కేసీఆర్ ను కలిసినవారిలో ఉన్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారు తమ అభిమాన నేతను కలిసి కరచాలనం చేసి భుజం మీద చేతులు వేయించుకుని మరీ ఫోటోలు దిగారు. అభిమాన నేతతో సెల్ఫీలు తీసుకున్నారు.

# నేటి నుంచే మహాలక్ష్మి పథకం అమలు

వీసీ సజ్జనార్‌తో సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి పథకం అమలుకు జీవో కూడా జారీ చేశారు. కాగా ఈ పథకానికి సంబంధించిన వివరాలను, నిబంధనలను వీసీ సజ్జనార్ వివరించారు. మహాలక్ష్మి పథకం అనేది ఓ చార్మిత్రాత్మక నిర్ణయమని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. పథకం ద్వారా ప్రజా రవాణా పుంజుకుంటుందన్నారు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలో ఉన్న మహిళలంతా వయసుతో సంబంధం లేకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించొచ్చని సజ్జనార్ స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలోని సిటీ ఆర్డినరీ, సిటీ మెట్రో బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించొచ్చని తెలిపారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా పల్లెవెలుగు, ఆర్టినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించొచ్చని పేర్కొన్నారు. ఉచిత ప్రయాణాలకు ఎలాంటి షరతులు, పరిమితులు లేవని కూడా స్పష్టం చేశారు. అయితే ఈ ఉచిత ప్రయాణానికి రాష్ట్రం లేదా కేంద్రం ఇచ్చిన ఏదైనా గుర్తింపు కార్డును మహిళలు కలిసి ఉండాలని సూచించారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళల స్వయం శక్తి పెరుగుతుందని సజ్జనార్ అభిప్రాయపడ్డారు. ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు కూడా తగ్గుతాయన్నారు. ఇప్పటికే ఆర్టీసీ సిబ్బందికి నిబంధనలు జారీ చేసినట్టు సజ్జనార్ తెలిపారు. డిసెంబర్ 9 తేదీ మధ్యాహ్నం నుంచి ఈ పథకం అమల్లోకి వస్తుందని మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేయొచ్చని సజ్జనార్ స్పష్టం చేశారు.

### ఆర్టీసీలో ఉచిత ప్రయాణంపై మార్గదర్శకాలు ఇవే..

1. బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్స్ అందరికీ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం వర్తిస్తుంది.
2. తెలంగాణ వ్యాప్తంగా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో డిసెంబర్ 9 నుంచి ఉచితంగా ప్రయాణం చేయవచ్చు
3. తెలంగాణ నుంచి పొరుగు రాష్ట్రాలకు వెళ్లే బస్సులలో అయితే రాష్ట్ర సరిహద్దు వరకు ఉచితం, బార్డర్ నుంచి డెస్టినేషన్ వరకు మాత్రమే టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది
4. కిలోమీటర్ల పరిధి విషయంలో ఎలాంటి పరిమితుల్లేవు. తెలంగాణ పరిధిలో మాత్రమే ఉచిత ప్రయాణం. మహిళలతో పాటు బాలికలు, విద్యార్థినులు, థర్డ్ జెండర్ కు కూడా ఉచిత ప్రయాణం
5. హైదరాబాద్ లో ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు.
6. స్థానికత ధ్రువీకరణ కోసం గుర్తింపు కార్డులను ప్రయాణ సమయంలో కండక్టర్లకు చూపించాలి
7. ప్రయాణించే ప్రతి మహిళకు జీరో టికెట్ మంజూరు చేయనుంది ఆర్టీసీ.

# తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం జగన్

ప్రభావంతో నష్టపోయిన బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని ఈ సందర్భంగా సీఎం జగన్ తెలిపారు. బాలిరెడ్డిపాలెంలో తుపాను బాధిత గ్రామస్థులు, రైతులతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఈ గ్రామాల్లో దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించే పనులు చేపడతామని, వారం రోజుల్లో అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికీ రూ.2,500 ఇస్తామని, పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామని అన్నారు. వర్షం వల్ల రంగు మారిన, తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, అన్నదాతలు ఆందోళన చెందాల్సిన పని లేదని ధైర్యం చెప్పారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా సీఎం జగన్ బాధితుల్లో ధైర్యం నింపారు. 'నాలుగైదు రోజుల్లో భారీ వర్షం కురిసింది. మనకు వచ్చిన కష్టం వర్ణనాతీతం. వరుస వర్షాలతో రైతులు నష్టపోయారు. 92 రిలీఫ్ కేంద్రాలు పెట్టాం. 60 వేల మంది బాధితులకు 25 కేజీల రేషన్ బియ్యంతో పాటు నిత్యావసరాలను పంపిణీ చేశాం. దేశంలో ఎక్కడా లేని విధంగా మన వద్ద వాలంటీర్ వ్యవస్థ ఉంది. ప్రతి ఇంటికీ వాలంటీర్ వచ్చి రూ.2,500 ఇస్తారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం. వారికి 80 శాతం సబ్సిడీతో విత్తనాలు అందిస్తాం. యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తున్నాం. స్వర్ణముఖి నదిపై హైలెవల్ వంతెన నిర్మిస్తాం. అవసరమైన వారు జగనన్న హెల్ప్ లైన్ ను సంప్రదించాలి. వారం రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తాం' అని సీఎం జగన్ వివరించారు.

# తెలంగాణ ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్

8 సార్లు ఎన్నికైన ఎమ్మెల్యేగా గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ ఉన్నారు. కేసీఆర్‌తోపాటు బీఆర్ఎస్‌కు చెందిన ఇతర ఎమ్మెల్యేల్లో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇప్పటివరకు 6 సార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. అటు కాంగ్రెస్‌లో 6 సార్లు ఎన్నికైన ఎమ్మెల్యేలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావులు ఇద్దరూ ప్రస్తుతం మంత్రి పదవులను చేపట్టారు. ఈ నేపథ్యంలో అక్బరుద్దీన్ ఓవైసీని ప్రొటెం స్పీకర్‌గా ఎంపిక చేశారు.

## రాజంపేటను పవన్ కళ్యాణ్‌కు

# బహుమతిగా ఇస్తాం

**అన్నమయ్య** జనసేన లో చేరిన అనంతరం తొలిసారి యల్లటూరు శ్రీనివాస రాజు భారీ బలప్రదర్శనతో నియోజకవర్గానికి మొట్ట మొదటి సారి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు జనసేన కార్యకర్తలు 50 కి.మీ మేర భారీ ర్యాలీ నిర్వహించారు సిద్ధవటం నుంచి భారీ ర్యాలీ గా రాజంపేట కు చేరుకున్నారు.దారి పొడవునా జనసేన నాయకులు అభిమానులు ఆనందంతో పూల వర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. డీ ఆర్ డి ఏ లో ఉన్నత స్థానం ఉద్యోగిగా ఉండి తన పదవికి రాజీనామా చేసి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి రాజకీయాలలోకి రావటం జరిగిందని తెలిపారు.మాధవరం లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధవటం నుంచి రాజంపేట కు నా వెన్నంటే ఉండి నాకు జేజేలు పలుకుతూ జనసేన కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు.జనసేన అధినేత పవన కళ్యాణ్ మాలో ఎవరికీ టికెట్ ఇచ్చిన మేము గెలిపించి రాజంపేట ను బహుమతి గ ఇస్తానని అని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఎన్నికల జోరు

**పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లా రామగుండం సింగరేణి ఏరియా గోదావరిఖని ఆర్ జీ 1 రెండవ బొగ్గు గని పై ఏఐటీయూసీ యూనియన్ గేట్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొన్నారు. ఏ యూనియన్ అయితే కార్మికుల హక్కులను కాపాడుతుందో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తుందో ఆ యూనియన్ ను వచ్చే గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించాలని కార్మికులను కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం ఏఐటీయూసీ కృషి చేసిందని, వచ్చే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐ ఎన్ టి యు సి యూనియన్ తమకు మద్దతు తెలిపాలని ఆయన కోరారు. సింగరేణిలో కొత్తగనుల ఏర్పాటు కోసం, ఉద్యోగాల కల్పన కోసం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈసారి తమ యూనియన్ కి అవకాశం ఇవ్వాలని కార్మికులను కోరారు .

# ద్వాదశ రూపాల్లో సూర్యుడి ఫొటోలు

ఉందీ శాటిలైట్. ఇంకొద్ది రోజుల్లో తన గమ్యస్థానానికి చేరుకుంటుంది. అప్పటి నుంచి పూర్తి స్థాయిలో సూర్యుడిపై అధ్యయనాలను మొదలు పెడుతుంది. నిర్దేశిత గమ్యానికి చేరుకోవడానికి ముందే- తన పని ఆరంభించింది. ఈ శాటిలైట్ ద్వారా అంతరిక్షంలోకి పంపించిన పేలోడ్స్ ఒక్కటొక్కటిగా యాక్టివేట్ అవుతున్నాయి. ఇస్రో పంపించిన ప్రధాన పేలోడ్ హై- ఎనర్జీ ఎల్ 1 ఆర్బిటింగ్ ఎక్స్ రే స్పెక్ట్రో మీటర్. ఇది 10- 150 కేవీ వైడ్ రేంజ్ ఎక్స్-రే ఎనర్జీ బ్యాండ్‌లో పనిచేస్తుంది. ఇప్పుడు తాజాగా మరో పేలోడ్ యాక్టివేట్ అయింది. ఆదిత్య ఎల్1లో పేలోడ్‌గా పంపించిన సోలార్ అల్ట్రావయెలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్ సూర్యుడిని అతి సమీపం నుంచి కొన్ని ఫొటోలను తీసింది. అవన్నీ కూడా అల్ట్రావయోలెట్ అంటే అతినీలలోహిత రూపంలో తీసినవే కావడం, అది కూడా సూర్యుడి వేవ్‌లెంగ్త్‌ను ఫుల్ డిస్క్‌గా చిత్రీకరించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. దీనికోసం వేర్వేరు ఫిల్టర్లను ఉపయోగించింది సూట్ పేలోడ్. ఈ ఫొటోలను తీసినప్పుడు ఆదిత్య ఎల్1 శాటిలైట్- సూర్యుడికి ఉన్న మధ్య వేవ్ లెంగ్త్ 200 నుంచి 400 నానో మీటర్లు. ఈ ఫొటోలను ఇస్రో విడుదల చేసింది. తన అధికారిక ఎక్స్ అకౌంట్‌లో వాటిని పోస్ట్ చేసింది. ఆదిత్యుడి క్రొమోస్పియర్, ఫొటోస్పియర్‌పై అధ్యయనం చేయడానికి ఇదొక అవకాశంగా భావిస్తోంది ఇస్రో.ఈ ఫొటోల్లో సన్ స్పాట్, ప్లేగ్, క్వైట్ సన్ రీజియన్స్ స్పష్టంగా కనిపిస్తోన్నాయి. వీటి ద్వారా సూర్యుడి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాలు లేదా సోలార్ రేడియషన్ భూ వాతావరణంపై ఏ రకంగా ప్రభావితం చేయగలుగుతాయనేది అధ్యయనం చేయవచ్చని ఇస్రో తెలిపింది. ఈ ఏడాది నవంబర్ 20వ తేదీన సూట్ పేలోడ్‌ను ఇస్రో యాక్టివేట్ చేసింది. ఈ పేలోడ్ నుంచి ఫొటోలు గానీ, ఇతర డేటా గానీ ఇస్రోకు అందడం ఇదే తొలిసారి. తొలి ప్రయత్నంలోనే సూర్యుడి వేవ్‌లెంగ్త్ ఫుల్ డిస్క్‌ను చిత్రీకరించడం పట్ల ఇస్రో సంతృప్తిని వ్యక్తం చేసింది.ఇస్రోతో పాటు పుణేలోని ఇంటర్- యూనివర్శిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్, మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, కోల్‌కతలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్, ఉదయ్‌పూర్‌లోని సోలార్ అబ్జర్వేటరీ, అస్సాంలోని తేజ్‌పూర్ యూనివర్శిటీ ఈ సూట్ పేలోడ్‌ను అభివృద్ధి చేశాయి.

# ఏపీలోనూ జనసేనకు అదే గతి

**విశాఖపట్నం** తెలంగాణ రాష్ట్రంలో జనసేనకు వచ్చిన ఎన్నికల ఫలితాలే ఆ పార్టీకి ఏపీలో కూడా వస్తాయని మంత్రి గుడివాడ అమర్నాథ్ ఎద్దేవా చేశారు. అదే విషయాన్ని విశాఖలో పవన్ నిర్వహించిన సభ మరోసారి రుజువు చేసిందన్నారు.విశాఖ అన్ని రకాలుగా మేలు చేసిందని చెప్పే విశాఖ రాజధాని అంశాన్ని ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రపంచ స్థాయిలో ఈ నగరం అభివృద్ధి చేయాలని సీఎం జగన్ ప్రయత్నిస్తుంటే ఈ సిటీపై విషం చిమ్ముతున్నారని, వ్యక్తిగతంగా సీఎంపై అవాస్తవాలతో కూడిన విమర్శలు చేశారని మండి పడ్డారు.తెలంగాణ ఎన్నికల ఫలితాలు చూశాక పవన్కు మతి భ్రమించినట్లు కనిపిస్తోందని ఏద్దేవా చేశారు.

## సీఎం రేవంత్‌ను కలిసిన ఎన్ఎస్యూఐ రాష్ట్ర అధ్యక్షుడు

**హైదరాబాద్** ప్రజా భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎన్ఎస్యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బలమూరి వెంకట్ కలిసి వినతిపత్రం అందజేసారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ప్రజా భవనంలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి విచ్చేసారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ను ఎన్ఎస్యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బలమూరి వెంకట్, అయన బృందం కలిసారు. టీఎస్ జెన్కో ఊఈ పరిక్షతో పాటు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన పరీక్షలు ఒకే రోజు ఉండడంతో వాటిని వాయిదా వేయాలని, జేఎన్టీయూ కి సంబంధించిన ఆర్ 18, ఆర్ 21, ఆర్ 22 క్రెడిట్ ఎగ్జిమ్షన్ గురించి కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు.

# రాజన్నను దర్శించుకున్న ఆది శ్రీనివాస్

**వేములవాడ** వేములవాడ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందన్న మాటను రెండు నెలల క్రితమే చెప్పానని, ఆ మాటే నిజమైందని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారిగా వేములవాడకు వచ్చిన ఆది శ్రీనివాసును ఆలయ అర్చకులు ఆశీర్వదించి స్వామివారి ప్రసాదాలను అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తానన్న హామీని నిలబెట్టుకుంటుందని, రేపటినుండి మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం ప్రారంభమవుతుందని అలాగే 10 లక్షల ఇన్సూరెన్స్ వర్తింపజేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని గ్యాలరీలను అమలు పరుస్తామన్నారు. వేములవాడ రాజన్న ఆలయ చైర్మన్ చేస్తే ఎమ్మెల్యేగా గెలవడన్న దుష్ప్రచారాన్ని పటాపంచలు చేసి రాజన్న ఆశీస్సులతో ఎమ్మెల్యేగా తనను, ఇటీవల పాదయాత్ర చేసిన సందర్భంలో రాజన్నను దర్శించుకున్న రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేశారని, తనపై పది సంవత్సరాలుగా ఎన్నికల సమయంలో ప్రతిసారి ప్రచారం చేశారని, అయినా కూడా ఆ రాజన్న ఆశీస్సులతో తాను గెలుపొందినట్లు చెప్పారు. రాజన్న ఆలయ అభివృద్ధికి డేటా 100 కోట్లు ఇస్తానని మాజీ సీఎం కేసీఆర్ స్వామికే శఠగోపం పెట్టిన కెసిఆర్ కు రాజన్న నే తగిన బుద్ధి చెప్పారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### - బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు

**ఆశ్వారావుపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే మెచ్చ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు పార్టీ శ్రేణులతో కలిసి మండల పరిధిలోని ధమ్మపేట, అశ్వారావుపేట మండల గ్రామాల్లో పర్యటించారు. అకాల వర్షాలను నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు తక్షణమే పంట నష్టపోయిన రైతులను కలిసి వివరాలను తెలుసుకొని పంట నష్టానికి అంచనా వేసి నష్టపరిహారం అదే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అకాలంగా కురిసిన ఈ వర్షం వల్ల రైతుల పెద్ద ఎత్తున వరి, మొక్కజొన్న, పొగాకు, వేరుశేనగ, పత్తి, పంటలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటచేతికి వచ్చే సమయంలో ఒక్కసారిగా తుఫాన్ తాకిడికి రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని అన్నారు. రైతులను ఆదుక నే విధంగా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని, పంట నష్టపోయిన రైతులకు ఏకరానికి రూ.25000 అందజేయాలని డిమాండ్ చేశారు

# ప్రజా భవన్‌కు పోటెత్తిన ప్రజలు

### - స్వయంగా వినతులు స్వీకరించిన సింఎ రేవంత్ రెడ్డి

**హైదరాబాద్** జ్యోతిరావు పూలే అంబేద్కర్ ప్రజా భవన్లో ప్రజా దర్బార్ ప్రారంభమైంది. దీంతో భారీ సంఖ్యలో ప్రజలు సీఎం క్యాంప్ ఆఫీస్కు తరలివచ్చారు. అధికారులు వారి పేర్లు నమోదుచేసుకుని ప్రజా భవన్లోకి అనుమతించారు. ప్రజలను నుంచి సీఎం రేవంత్ రెడ్డి నేరుగా అర్జీలను స్వీకరించారు. వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క ఉన్నారు. ముఖ్యమంత్రి అత్యవసర సమావేశం నిమిత్తం సెక్రటేరియట్ బయలుదేరారు. అనంతరం ప్రజా దర్బార్ కు వివిధ సమస్యల పరిష్కారానికై వచ్చిన ప్రతిఒక్కరి నుండి మంత్రి సీతక్క విజ్ఞాపనలు స్వీకరించారు. ప్రజాదర్బార్ నిర్వహణకు ప్రభుత్వం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్యమంత్రి కార్యాలయం ముఖ్యకార్యదర్శి శేషాద్రి, డీజీపీ రవిగుప్తా, జలండలి ఎం.డి. దాన కిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, ముషార్రాఫ్ తదితర అధికారులు ప్రజాదర్బార్ నిర్వహణను సమన్వయం చేశారు. గ్రీవెన్స్ రిజిస్ట్రేషన్ లకు 15 డేస్కులను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ప్రతి విజ్ఞాపన పత్రాన్ని ఆన్ లైన్ ఎంట్రీ చేసి, ప్రతి విజ్ఞాపన కు ప్రత్యేక గ్రీవెన్స్ నెంబర్ ఇచ్చి, ప్రింటెడ్ ఎకనాలెడ్జిమెంట్ ఇచ్చారు. పిటిషన్ దారులకు ఎస్ఎంఎకస్ ద్వారా కూడా ఎకనాలెడ్జిమెంట్ పంపేవిధంగా ఏర్పాటు చేశారు. ప్రజాదర్బార్ లోపల ప్రజలు కూర్చోవడానికి 320 సీట్లను ఏర్పాటు చేశారు. బయట కూడా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఎండ నుంచి రక్షణకై క్యూలైన్ల పైన నీడను కల్పించారు. ద్వారాల వద్ద నిలుచున్న వారికి , ప్రజాదర్బార్ లోకి వచ్చిన ప్రజలకు తాగునీటి వసతి, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించారు. హైదరాబాద్ నగరం నుండే కాకుండా వివిధ జిల్లాల నుంచి విజ్ఞాపనలతో వచ్చిన ప్రజలతో ప్రజాదర్బార్ కిక్కిరిసింది.

# అమరవీరుల స్మృతి వనంకి అభివృద్ధి జీవో విడుదల

**ఇంద్రవెల్లి** భూమి కోసం విముక్తి కోసం దోపడికి వ్యతిరేకంగా తిరగబడి అసువులు బాసిన అమరవీరుల స్మారకార్థం ఆదిలాబాద్ జిల్లా.. ఇంద్రవెల్లిలో ఏర్పాటు చేసిన స్థూపం వద్ద స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలన్నది అక్కడి గిరిజనుల చిరకాల స్వప్నం. ఎట్టకేలకు ఆ కల నెరవేరే క్షణాలు ఆసన్నమయ్యాయి.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఇంద్రవెల్లిని సందర్శించి స్థూపం వద్ద గ్రామ సభ ఏర్పాటు చేసి గిరిజన పెద్దలతో సంప్రదింపులు జరిపారు. ఇంద్రవెల్లిలోని అమరవీరుల స్మారక స్థూపాన్ని సందర్శించి అమరులకు నివాళులు అర్పించి అనంతరం అక్కడే గిరిజన పెద్దలు, అధికారులతో స్మృతి వనం ఏర్పాటు గురించి చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా.. గిరిజనులకు ఇచ్చిన హామీ మేరకు ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం వద్ద స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు ఆదిలాబాద్ జిల్లా.. కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ స్మృతి వనం ఏర్పాటు విషయమై గిరిజన పెద్దలతో సంప్రదింపులు జరిపారు. స్మృతి వనం ఏర్పాటు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపేందుకు నివేదికను కూడా సిద్ధం చేశారు.

# శనివారం నుంచి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమా వేశాలు ప్రారంభం

**హైదరాబాద్** శనివారం నుంచి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. నూతన శాసనసభను రేపు సమావేశ పరచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సమావేశం కంటే ముందే ప్రోటెం స్పీకర్ ను నియమించాల్సి ఉంటుంది.ఎన్నికైన సభ్యుల్లో సీనియర్ ఒకరిని ప్రోటెం స్పీకర్ గా గవర్నర్ నియమిస్తారు. ప్రోటెం స్పీకర్ చే రాజ్ భవన్ లో గవర్నర్ ప్రమాణస్వీ కారం చేయిస్తారు. మిగిలిన ఎమ్మెల్యేల చేత ప్రోటెం స్పీకర్ శాసనసభలో ప్రమాణ స్వీకారం చేయి స్తారు. సభ్యుల ప్రమాణ స్వీకార అనంతరం సభాపతి ఎన్నిక చేపడ తారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గా గడ్డం ప్రసాద్ కుమార్ ను ఎన్ను కున్న విషయం



# ఆ ఒక్క డైలాగ్‌కు పడిపోయా : కియారా అద్వానీ

ఈ ఏడాది ఫిబ్రవరిలో బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాను వివాహమాడింది అగ్ర కథానాయిక కియారా అద్వానీ. 'షేర్షా' చిత్రంలో వీరిద్దరూ కలిసి నటించారు. అక్కడే ఈ జంట మధ్య ప్రేమ చిగురించింది. అనంతరం వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఈ నేపథ్యంలో ఇటీవల 'కాఫీ విత్ కరణ్' షోలో పాల్గొన్న కియారా అద్వానీ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. భర్త సిద్ధార్థ్ మల్హోత్రా తనకు లవ్ ప్రపోజ్ చేసిన క్షణాలను గుర్తుచేసుకుంది. ఆమె మాట్లాడుతూ 'సిద్ధార్థ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓసారి రోమ్ టూర్‌కు వెళ్లాను. అక్కడ ఓ రోజు క్యాండిల్ లైట్ డిన్నర్ చేసిన తర్వాత రోమ్ వీధుల్లో సరదాగా నడుచుకుంటూ వెళ్తున్నాం. అప్పుడు ఓ వ్యక్తి మా దగ్గరకు వచ్చి వయోలిన్ ప్లే చేస్తూ పాట వినిపించాడు. వెంటనే సిద్ధార్థ్ మోకాళ్లపై కూర్చొని 'షేర్షా' సినిమాలోని 'ఢిల్లీ కా సీదా సాదా లుండా హూ' (ఢిల్లీకి చెందిన ఓ సాధారణ అబ్బాయిని) అనే డైలాగ్ చెప్పి లవ్ ప్రపోజ్ చేశాడు.

ఏదో తెలియని ఆనందంలో వెంటనే ప్రేమకు అంగీకారం తెలియజేశా. మా స్నేహితుడొకరు ఈ సంఘటనను వీడియో తీశారు. నా జీవితంలో చిరకాలం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకమది' అంటూ ఆనందం వ్యక్తం చేసింది.

# యానిమల్ సినిమాపై అల్లు అర్జున్ ప్రశంసల జల్లు



బాలీవుడ్ నటుడు రణబీర్ కపూర్ హీరోగా నటించిన 'యానిమల్' మూవీ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తుంది. మొదటిరోజు నుంచే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్‌ను పరుగులు పెట్టిస్తుంది. మొదటిరోజు ఈ సినిమా రూ.116 కోట్లు వసూలు చేయగా.. రెండో రోజు ఏకంగా రూ.236 కోట్లు వసూలు చేసింది. ఇక మూడో రోజు వరల్డ్‌వైడ్‌గా రూ.356 కోట్లు వసూళ్లు రాబట్టింది. తాజాగా ఈ చిత్రం రూ.563 కోట్లతో దూసుకుపోతుంది. ఇక ఇప్పటికే ఈ సినిమా చూసిన పలువురు సినీ ప్రముఖులు యానిమల్‌పై రివ్యూలు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా చూసిన టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చిత్ర యునిట్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. యానిమల్ సినిమా జస్ట్ మైండ్ బ్లోయింగ్ అని.. ఆ సినిమాటిక్ బ్రిలియన్స్ పిచ్చెక్కించిందని ట్విట్టర్ వేదికగా తెలిపాడు. రణబీర్ కపూర్ ఇండియన్ సినిమా ఎక్స్ పీరియన్స్‌ను వేరే లెవల్ కు తీసుకువెళ్లావు. చాలా స్ఫూర్తిదాయకంగా ఉంది. మీ మ్యాజిక్‌తో నా నోట మాటలు రావడం లేదు. రష్మిక, బ్రిలియంట్ గా నటించావ్ ఇప్పటి దాకా నీ బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇది, ఇంకా ఇలాంటివి మరెన్నో చేయబోతున్నావని అర్థం అవుతోంది. బాబీ డియోల్ మీ నటన మమ్మల్ని సైలెంట్ చేసింది, మీ టెరిఫిక్ నటనకు నా రెస్పెక్ట్. యంగ్ హీరోయిన్ తృప్తి గుండెలను బ్రేక్ చేస్తోంది, ఇంకా చేస్తుందని భావిస్తున్నాను. మిగతా అందరు నటీనటులు, టెక్నీషియన్లు కూడా సినిమాను మరో లెవల్‌కి తీసుకు వెళ్లారు, వాళ్లందరికీ కంగ్రాట్స్. సందీప్ రెడ్డి వంగా జస్ట్ మైండ్ బ్లోయింగ్. మీరు అన్ని సినిమా పరిమితులను అధిగమించారు, మీరు మరోసారి మా అందరినీ గర్వపడేలా చేశారు. మీ సినిమాలు ఇప్పుడు మరియు భవిష్యత్తులో భారతీయ సినిమా ముఖచిత్రాన్ని ఎలా మార్చబోతున్నాయో నేను స్పష్టంగా చూడగలనని అల్లు అర్జున్ రాసుకొచ్చాడు. కాగా ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.




# తారక్ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్

## - డంకీ, సలార్ సినిమాలతోపాటు దేవర టీజర్?



టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ హీరోగా.. కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'దేవర'. ఈ చిత్రంతో శ్రీదేవి గారలపట్టి జాన్వీకపూర్ తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అవుతుంది. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలిభాగం 2024 ఏప్రిల్ 5న విడుదల కానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి తారక్ లుక్‌తో పాటు, సైఫ్ అలీఖాన్, జాన్వీకపూర్ లుక్‌లను రిలీజ్ చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ సినిమా టీజర్ ఎప్పుడు వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అంటూ తారక్ ఫ్యాన్స్ వెయ్యి కండ్లతో ఎదురు చూస్తున్నారు. అయితే ఈ టీజర్‌పై ఒక సాలిడ్ న్యూస్ బయటకు వచ్చింది. దేవర టీజర్‌ను డిసెంబర్ 25న కానీ లేదా జనవరి 1 విడుదల చేయనున్నట్లు సోషల్ మీడియాలో టాక్ నడుస్తుంది. అయితే లేటెస్ట్‌గా దేవర టీజర్‌ని డిసెంబర్ 22న విడుదల కానున్న రెండు పాన్ ఇండియా సినిమాలు సలార్, డంకీ సినిమాలతో థియేటర్స్‌లో విడుదల చేయనున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే మాత్రం దేవరకి సాలిడ్ రీచ్ దొరికేసినట్లే. ఓవర్సీస్‌లో డంకీ సినిమాకి, ఇండియాలో సలార్ సినిమాకి సాలిడ్ బజ్ ఉంది కాబట్టి ఈ సినిమాలకి పాటు దేవర టీజర్ అటాచ్ చేస్తే బాగుంటుంది అని మేకర్స్ అలోచిస్తున్నట్లు సమాచారం. కాగా దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# భారీ కేక్‌ను కట్ చేసిన బాలీవుడ్ సినీ దిగ్గజం




బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర శుక్రవారం తన 88వ జన్మదినోత్సవం జరుపుకున్నారు. ధర్మేంద్ర బర్త్‌డే సందర్భంగా జుహులోని ఆయన నివాసానికి పెద్ద సంఖ్యలో అభిమానులు చేరుకున్నారు. తండ్రి ధర్మేంద్ర బర్త్‌డే సందర్భంగా ఆయన కుమారులు సన్నీ డియోల్, బాబీ డియోల్ శుభాకాంక్షలు తెలిపారు. కుమారుల సమక్షంలో ధర్మేంద్ర భారీ బర్త్‌డే కేక్‌ను కట్ చేశారు. సినీ పరిశ్రమలో దిగ్గజాల వంటి దర్శక నిర్మాతలతో పనిచేసిన ధర్మేంద్ర తన సుదీర్ఘ సినీ కెరీర్‌లో ఫూల్ ఔర్ పత్తర్, షోలే, చుప్కే చుప్కే, యాదోంకీ బారాత్, సీతా ఔర్ గీఆ, ధరంవీర్ వంటి పలు హిట్ చిత్రాల్లో నటించారు. హేమమాలిని, మీనా కుమారి, సైరా బాను వంటి ప్రముఖ నటీమణులతో ఆయన స్క్రీన్ షేర్ చేసుకున్నారు. ఇక ధర్మేంద్ర చివరి సారిగా కరణ్ జోహార్ రాకీ ఔర్ రాణి కి ప్రేమ్ కహాని మూవీలో రణ్‌వీర్ సింగ్ తాతగా కనిపించారు.

# రజనీకాంత్ ఇల్లును చుట్టుముట్టిన వరదనీరు



మిగ్‌జాం తుఫాన్ తాకిడికి తమిళనాడు రాజధాని చెన్నై అతలాకుతలమైంది. భీకర గాలులు, కుండపోత వానతో చెన్నైలోని అనేక ప్రాంతాలు పూర్తిగా నీటమునిగాయి. నగరంలో కురిసిన భారీ వర్షాల ధాటికి జనజీవనం అస్తవ్యస్తమైంది. వర్షాలు తగ్గి రెండు రోజులు అయినప్పటికీ నగరం ఇంకా వరద ముంపులోనే ఉంది. చాలా ప్రాంతాల్లో వరద నీరు ఇంకా తొలగిపోలేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యవసర వస్తువుల కొరత, కరెంటు, ఆహారం, నీరు లేక అల్లాడుతున్నారు. కేవలం సామాన్య ప్రజలే కాదు పలువురు స్టార్ సెలబ్రిటీలు కూడా ఈ వరదల్లో చిక్కుకున్నారు. ప్రముఖ స్టార్ నటుడు రజినీకాంత్ ఇంటిని కూడా వరద నీరు చుట్టుముట్టింది.. చెన్నైలోని పోయెస్ గార్డెన్ ప్రాంతంలో ఉన్న రజినీ ఇంటి బయట భారీగా వరద నీరు నిలిచిపోయింది. నీటి ఎద్దడి కారణంగా ఆ ప్రాంతంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. రజినీకాంత్ ఇంటి వద్ద వరదనీటికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# రామ్‌చరణ్‌ను కలిసిన నెట్‌ఫ్లిక్స్ కో.సిఇఓ ఫొటోలు వైరల్



టాలీవుడ్ దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్ఆర్ఆర్' చిత్రం ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ చిత్రం భాషతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా అదరగొట్టింది. ఆడియన్స్ ను మెప్పించడంతో పాటు బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. ఎన్నో అంతర్జాతీయ అవార్డులను కొల్లగొట్టింది. అంతేకాదు, భారతీయ సినిమా ఖ్యాతిని 'ఆర్ఆర్ఆర్' చిత్రం ఆస్కార్ వేదిక వరకూ తీసుకెళ్లింది. ఈ చిత్రంలోని 'నాటు నాటు' పాట ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. అయితే ఈ చిత్రం ఆస్కార్ స్థాయిలో వెలుగులు విరజిమ్మిన నేపథ్యంలో టాలీవుడ్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఫేమ్ అంతర్జాతీయ స్థాయికి చేరింది. హాలీవుడ్ నుంచి కూడా రామ్ చరణ్‌కి ఆఫర్స్ వెల్లువలాగ వస్తూనే ఉన్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా నెట్‌ఫ్లిక్స్ కో- సీఈవో టెడ్ సరాండొస్ గురువారం హైదరాబాద్‌లో అడుగుపెట్టి నేరుగా టాలీవుడ్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నివాసానికి విచ్చేశారు. ఇక ఈ భేటీలో రామ్ చరణ్‌తో పాటు మెగాస్టార్ చిరంజీవి, సాయిధరమ్ తేజ్, వైష్ణవ్ తేజ్ నిర్మాత శోభు యార్లగడ్డ తదితరులు ఉన్నారు. వీరందరితో టెడ్ సరదాగా కాసేపు ముచ్చటించారు. అనంతరం భారత్‌లో తమ తదుపరి ప్రణాళికల గురించి, వ్యాపార విస్తరణ, సినిమాలు తదితర అంశాలపై చర్చించారు. ఇక ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు.. ఈ భేటీ క్యాజువల్‌గా జరిగిందా.. ఏదైనా ప్రాజెక్టు కోసం జరిగిందా అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# రేవంత్‌ను స్వేచ్ఛగా పనిచేసుకోనిస్తారా.?

**- అధికారంలోకి రాగానే అందరూ హీరోలే - గతంలో అధికారంలోకి తీసుకురావడానికి అందరూ జీరోలే**
**- రేవంత్ చరిష్మా తోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నిన్న ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం మొత్తం కదిలి వచ్చింది. కానీ కాబోయే మంత్రులకు రేవంత్ రెడ్డి కాకుండా అధిష్టానమే ఫోన్ చేసింది. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం తిరుగులేని మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ పార్టీ పెద్దలందరినీ రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించారు. అప్పటికే తన మంత్రివర్గంలో ఎవరు ఉండాలో రాజశేఖర్ రెడ్డి నిర్ణయించారు. వ్యక్తిగతంగా వారికి సమాచారం కూడా పంపించారు. అయితే ఎవరు మంత్రులు అవుతున్నారనే విషయాన్ని అధిష్టానానికి చెప్పాలి కాబట్టి తన అంతరంగికుడు కెవిపి రామచంద్రరావు ద్వారా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి మంత్రివర్గ కూర్పును పూర్తిగా వివరించారు. ప్రమాణస్వీకారం రోజున నేరుగా బేగంపేట విమానాశ్రయం వద్దకు వెళ్లి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మన్మోహన్ సింగ్ వంటి వారిని తోలుకొని వచ్చారు. తన ప్రమాణ స్వీకార సందర్భంగా వారందరి ఆశీస్సులు తీసుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఇక ఆనాటి సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి మీద చాలా ఫిర్యాదులు చేసినప్పటికీ అధిష్టానం పెద్దగా పట్టించుకోలేదు. పైగా ఉచిత విద్యుత్తు, ఫీజు రియంబర్స్మెంట్, 108 వంటి పథకాలకు రాజశేఖర్ రెడ్డి రూపకల్పన చేశారు. ఆ పథకాలు నేడు దేశం మొత్తం అమరవుతున్నాయంటే దానికి రాజశేఖర్ రెడ్డి నాడు తీసుకున్న చొరవే కారణం. అంటే కాంగ్రెస్ పార్టీ ఆరోజు రాజశేఖర్ రెడ్డిని స్వేచ్ఛగా పని చేసుకోనిచ్చింది. ప్రస్తుతం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయిన నేపథ్యంలో ఆ స్వేచ్ఛ ఉందా అంటే ఒకసారి ఆలోచించుకోవలసి వస్తోంది.

### అసలు ఏం జరిగిందంటే..

తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం మొత్తం కదిలి వచ్చింది. కానీ కాబోయే మంత్రులకు రేవంత్ రెడ్డి కాకుండా అధిష్టానమే ఫోన్ చేసింది. అంతేకాదు ప్రమాణ స్వీకారం లో ఎవరెవరు ముందుకు రావాలో అధిష్టానమే నిర్ణయించింది. అయితే మంత్రులకు కేటాయించిన శాఖలకు సంబంధించి సోషల్ మీడియాలో నిన్న కొన్ని వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే చివరికి అధిష్టానం రంగంలోకి దిగి ఎవరికీ శాఖలు కేటాయించలేదని పేర్కొంది. మరోసారి అందర్నీ ఢిల్లీకి పిలిపించి అక్కడ శాఖలు కేటాయిస్తామని అధిష్టానం ప్రకటించింది. అంతేకాదు ప్రకటించని కొన్ని శాఖలు కూడా అక్కడే ఖరారు చేస్తామని వివరించింది. ఈ పరిణామాలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇబ్బంది పడుతున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర మంత్రుల కేటాయింపులు కూడా అధిష్టానం వేలు పెట్టడం ఏంటని వారు తమ అంతరంగీకుల వద్ద వాపోతున్నట్టు తెలుస్తోంది. గతంలో ఇలాంటి సంప్రదాయం ఉండేది కాదని ఇప్పుడు అధిష్టానం ఇలా చేయడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని వారు వాపోతున్నట్టు సమాచారం. అధిష్టానం చర్యలతో రేవంత్ రెడ్డి కూడా ఒకింత ఆగ్రహం గానే ఉన్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి లాగానే రేవంత్ రెడ్డిని కూడా పనిచేసుకొనిస్తే కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని 15, 20 ఏళ్ల వరకు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పాలన అందించే విధంగా బలోపేతం అవుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఆస్పత్రిలో వైద్యులు ఉండరు వైద్య సేవలు అందవు

**- ప్రైవేటు ఆసుపత్రులకు పోయి జేబులు ఖాళీ చేసుకుంటున్న రోగులు**
**- అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అన్న చందంగా బోధన్ ప్రభుత్వ ఆసుపత్రి తీరు**

**బోధన్( ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తీరు అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అన్న చందంగా మారిందని రోగులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. చికిత్సల కోసం వచ్చిన రోగులకు అన్ని రోగాలకు ఒకే గోళీలు ఇస్తున్నారని , ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉండవలసిన వైద్యులు 12 గంటలకే వెళ్ళిపోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన రోగులు మాత్రం వైద్యులు లేకపోవడంతో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో స్కానింగ్ మిషన్లో ఇతర మిషన్లు ఉన్నప్పటికీ అవి పని చేయడం లేదని వాటికి సంబంధించిన సిబ్బంది లేకపోవడంతో రోగులు స్కానింగ్ ఇతర టెస్టులు బయట చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్న చందంగా బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మారిందని ప్రజలు మండిపడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రెగ్యులర్ వైద్యుల కొరత ఉందని కాంట్రాక్ట్ బేస్ మీద కొంతమంది వైద్యులు తీసుకోవడం జరిగిందని ఉన్న రెగ్యులర్ వైద్యులు కూడా డిప్యూటేషన్ పై వెళ్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అనేక రోగాలకు సంబంధించి ప్రజలు చికిత్స కోసం వస్తే సరైన చికిత్సలు అందడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రజలు చేసేది ఏమీ లేక అప్పులు తెచ్చి ప్రైవేట్ ఆస్పత్రిలో చిక్సలు చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. యాజమాన్యం మాత్రం టెస్టుల పేరుతో ఫీజుల పేరుతో దారుణంగా వసూలు చేస్తున్నారని మెడికల్ లో సైతం అత్యధికంగా పైసలు వసూలు చేస్తూ మెడికల్ మాఫియా చికిత్స కోసం రోగులు వారి బంధువుల పాలిట శాపంగా మారుతున్నారని డబ్బులు దారుణంగా వసూలు చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బోధన్ పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రుల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో ఫీజుల పేరుతో 500 నుంచి ఆపై డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇక టెస్టుల పేరుతోటి దారుణంగా వసూలు చేస్తున్నారని వారికి అడ్డు అదుపు లేకుండా పోయిందని ప్రజలు మండిపడుతున్నారు. ప్రజలు పీడించిన డబ్బులతో మేడల మీద మేడలు కడుతూ రోగులు వస్తే కతం వారు జేబులు ఖాళీ చేయాల్సిందే ,అప్పు తేవాల్సిందే




అప్పుడే సరైన చికిత్స అందుతాయని చందంగా మారిందని, చికిత్సలు కూడా అరకొరగా అందిస్తున్నారని ఆపై ఇక చేయి దాటితే నిజాంబాద్ లేక హైదరాబాద్కు రిఫర్ పేరుతో పంపిస్తున్నారు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాస్థాయి అధికారులు వీటిపై దృష్టి పెట్టి రోగులకు, ప్రజలకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# బీఆర్ఎస్ ఎల్పీ నేతగా కేసీఆర్.?

**- కాంగ్రెస్ సర్కార్‌పై పోరాటానికి రెడీ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ శాసన సభా పక్ష నేతగా కేసీఆర్ ఎన్నికవనున్నారు. శనివారం ఉదయం తొమ్మిదిగంటలకు తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ శాసనసభ్యులు సమావేశం కానున్నారు. ఈ సమావేశం వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరగనుంది. ఈ సమావేశంలోనే పార్టీ శాసన సభా పక్ష నేతగా కేసీఆర్ ను ఎమ్మెల్యేలు ఎన్నుకోనున్నారు. అసెంబ్లీలో ను కేసీఆర్ ప్రతిపక్ష నేతగా వ్యవహరించనున్నారు. మొదట కేసీఆర్ ఎల్పీ లీడర్ గా ఉండటం లేదన్న వార్తలు వచ్చాయి. కేటీఆర్ , హరీశ్ రావు లేదా కడియం శ్రీహరి ఎల్పీ లీడర్ గా ఎన్నికవుతారని , అసెంబ్లీలో పార్టీని నడిపిస్తారని వార్తలు వచ్చాయి. కాని అసెంబ్లీలో అధికార పార్టీని దీటుగా అడ్డుకునేందుకు కేసీఆరే బరిలోకి దిగుతారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### కేసీఆరే బీఆర్ఎస్ఎల్పీ నేతగా ఉండాలనుకుంటున్న ఎమ్మెల్యేలు..

ఆయన హాజరు కాలేని పరిస్థితుల్లో ఉన్నప్పటికీ కేసీఆర్ నే తమ నేతగా ఎంపిక చేసుకోవాలని ఎమ్మెల్యేలు నిర్ణయించుకున్నారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి కేసీఆర్ నేతృత్వంలోనే ముందుకెళ్లాలని అనుకుంటున్నారు. రెండు నెలల వరకూ అసెంబ్లీలో సమావేశాలు జరిగితే ఉపనేతలుగా ఎన్నికయ్యే వారు బాధ్యతలు నిర్వహిస్తారు. అధికారికంగా ప్రతిపక్ష నేతగా మాత్రం కేసీఆరే ఉంటారు.

### కేటీఆర్ వర్కింగ్ ప్రతిపక్ష నేత

కేసీఆర్ ఇక పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి పెట్టాలని అనుకున్నారని కేటీఆర్ కు ప్రతిపక్ష నేతగా బాధ్యతలు ఇవ్వాలనుకుంటున్నారని రెండు రోజులుగా విస్తృతంగా చర్చ జరుగుతోంది. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రతీకార రాజకయాలకు పాల్పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. అందుకే ప్రతిపక్ష హోదాలో కేసీఆర్ ఉండటమే మంచిదన్న వాదన ను కొంతమంది సీనియర్ నేతలు వినిపించినట్లుగా చెబుతున్నారు. కేసీఆర్ కూడా పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఎలాగూ జాతీయ రాజకీయాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నందున అప్పుడే ఎమ్మెల్యే పదవికి ప్రతిపక్ష నేత పదవికి కూడా రాజీనామా చేయవచ్చునని ఇప్పటికైతే తానే ఉండటం మంచిదని ఆయన నిర్ణయానికి వచ్చారని అంటున్నారు.

### పూర్తి సమయం పార్టీ బలోపేతం కోసం కేటాయించే అవకాశం..

ప్రస్తుతానికి కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి బాగోలేదు. ఆయన రెండు నెలల పాటు ఎలాంటి రాజకీయ కార్యకలాపాల్లోనూ పాల్గొనే అవకాశం లేదు. పదేళ్లుగా అవిశ్రాంతంగా కష్టపడినందున మరో రెండు నెలల పాటు ఆయనను విశ్రాంతిగా ఉండనివ్వాలని కుటుబంసభ్యులు కూడా భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. విశ్రాంతిలో ఉన్నా పార్లమెంట్ ఎన్నికల కోసం ఆయన వ్యూహాలు సిద్ధం చేసే అవకాశం ఉంది. గతంలో ప్రభుత్వ బాధ్యతల కారణంగా పార్టీపై పెద్దగా దృష్టి పెట్టే పరిస్థితి ఉండేది కాదు. ఈ సారి పూర్తిగా పార్టీపైనే దృష్టి కేంద్రీకరించనున్నారు.

# కెసిఆర్ కోసం ఆస్పత్రికి ఎవరూ రావద్దు

**- కార్యకర్తలకు హరీష్ రావు సూచన**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను పరామర్శించేందుకు ఎవరూ హాస్పిటల్ రావొద్దని అభిమానులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ ఆరోగ్యం నిలకడగానే ఉందని అభిమానులు ఆందోళన చెందవద్దన్నారు. కేసీఆర్‌ను పరిశీలించిన వైద్యులు తుంటి ఎముక విరిగినట్లు గుర్తించారు. దీంతో ఐసీయూకి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం కేసీఆర్‌కు హిప్ రీప్లేస్‌మెంట్ సర్జరీ చేయనున్నారు. కేసీఆర్ కోలుకోవడానికి ఆరు నుంచి ఎనిమిది వారాలు పడుతుందని హరీశ్ రావు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాలుజారి పడటంతో ఆయనకు గాయమైన విషయం తెలిసిందే. దీంతో గురువారం అర్ధరాత్రి సోమాజిగూడలోని యశోద దవాఖానకు తరలించారు. పరిశీలించిన వైద్యులు ఎడమ కాలి తుంటి ఎముక విరిగిందని నిర్ధారించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. తుంటి ఎముక మార్పిడి చేయాలని, కోలుకోవడానికి 6 నుంచి 8 వారాలు పడుతుందని చెప్పారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని వెల్లడించారు. కాగా, దవాఖానలో చికిత్స పొందుతున్న కేసీఆర్‌ను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదం వల్ల పెద్ద శస్త్ర చికిత్స జరుగనుంది. ఆయన త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ కుటుంబ సభ్యులతోపాటు తాము కూడా ప్రార్థిస్తున్నామని చెప్పారు. ఈమేరకు ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు.

# లూటీ చేసిన ప్రతి పైసా కక్కిస్తా

**- ఇది మోడీ గ్యారెంటీ అంటూ ట్వీట్**

**- ఎక్స్ వేదికగా మోడీ ఘాటు వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** ప్రజల నుంచి లూటీ చేసిన ప్రతి పైసాను వెనక్కి రప్పిస్తామని, ఇది మోదీ గ్యారెంటీ అని 'ఎక్స్' వేదికపై మోదీ శుక్రవారంనాడు ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షాలపై ప్రధానంగా కాంగ్రెస్ పార్టీపై ఆయన తన ట్వీట్‌లో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జార్ఖండ్ కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహుతో సంబంధం ఉన్న ఒక వ్యాపార సంస్థకు చెందిన వేర్వేరు ప్రదేశాల నుంచి కోట్లాది రూపాయల నగదు ఐటీ దాడుల్లో పట్టుబడింది. ఈ కథనాన్ని తన పోస్ట్‌కు మోదీ జత చేశారు. ఈ కరెన్సీ నోట్ల గుట్టలను దేశప్రజలంతా చూసిన తర్వాత ఆ పార్టీ నాయకుల నిజాయితీ, చెప్పే ఉపన్యాసాలు వినాలని, ప్రజల నుంచి లూటీ చేసిన ప్రతి పైసాను వాపలు చేయాల్సిందేనని, ఇది మోదీ గ్యారెంటీ అంటూ పలు ఇమోజీలతో మోదీ హెచ్చరించారు. బీరువాల నిండా నోట్ల కట్టలున్న ఒక కథనం కూడా ట్వీట్‌కు ఆయన జోడించారు. ఒడిశా, జార్ఖండ్‌లలో ఐటీ శాఖ గురువారం జరిపిన పలు దాడుల్లో వివిధ మద్యం తయారీ సంస్థలకు చెందిన రూ.300 కోట్లు పట్టుబడ్డాయి. పన్ను ఎగవేత ఆరోపణలపై బుధవారం నుంచి సుమారు అర డజనుకు పైగా సంస్థల్లో ఈ దాడులు కొనసాగుతున్నాయి. కేవలం ఒడిశాలోని బౌద్ధ్, రాయడిహ్, సంబల్‌పూర్, బాలంగీర్ జిల్లాల్లోని బీడీపీఎల్ పర్మిసెస్, జార్ఖండ్‌లోని రాంచీ, లోహర్‌డగ జిల్లాల్లో రూ.150 కోట్లు పట్టుబడినట్టు అధికారులు చెబుతున్నారు. బీడీపీఎల్ యజామానులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్న కారణంగా కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహు ఇంటిపై కూడా అధికారులు దాడులు జరిపినట్టు సమాచారం. దాడులు జరిగిన కంపెనీలతో బీజేపీ నేత జోగేష్ సిన్హాకు సంబంధాలున్నట్టు బీజేపీ ఎమ్మెల్యే సుందర్‌గఢ్ కుసుమ్ టెటే ఆరోపించారు. అయితే ఆ ఆరోపణలను సిన్హా తోసిపుచ్చారు. డిస్టలరీ యజమానులతో తనకు ఫ్యామిలీ పరమైన సంబంధాలు మాత్రమే ఉన్నాయని చెప్పారు. కాగా, ఇటీవల మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం, లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో 'ఎక్స్' వేదకగా మోదీ తన యుద్ధాన్ని ఉధృతం చేస్తున్నారు. ప్రతిపక్షాల విచ్ఛినకర కుట్రలను తిప్పికొట్టారంటూ ఎన్నికల ఫలితాల అనంతరం మోదీ ట్వీట్ చేశారు.

# ఉద్యమకారులకు శుభవార్త

**- కేసులు ఎత్తివేత**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కొత్తగా కొలువుదీరిన రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుంచే దూకుడుగా వ్యవహరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీల అమలుకు ఆదేశాలు జారీ చేశారు. అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించే మహాలక్ష్మి పథకాన్ని రేపటి నుంచి అమలు చేసేందుకు జీవో కూడా విడుదల చేశారు. మరోవైపు సర్కారు కొలువుదీరిన తర్వాతి రోజే ప్రజా దర్బార్ నిర్వహించి.. తమది ప్రజా ప్రభుత్వమని తెలంగాణ సమాజానికి చెప్పే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉంటే తాను సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో తెలంగాణను అమరులు, ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తానని మాటిచ్చిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులపై నమోదైన కేసులన్నీ ఎత్తివేయాలని రేవంత్ సర్కారు నిర్ణయించింది. ఈ మేరకు పోలీసులకు ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. 2009 నుంచి ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ అవతరించిన 2014 జూన్ 2 వరకు ఉద్యమకారులపై నమోదైన కేసుల వివరాలను ఇవ్వాలని అన్ని జిల్లాల ఎస్పీలకు డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. వివరాలు వచ్చిన వెంటనే.. ఉద్యమకారులపై నమోదైన కేసులను ఎత్తివేయనున్నట్టు తెలుస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ సర్కారు హయాంలో ఉద్యమకారులపై ఉన్న కేసులను ఎత్తివేయాలని అప్పటి సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేయగా పోలీసు ఉన్నతాధికారులు పలువురిపై ఉన్న కేసులను ఎత్తేశారు. కాగా అసలైన ఉద్యమకారులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని పదే పదే ఆరోపిస్తూ వచ్చిన రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారందరిపై ఉన్న కేసులను ఎత్తేసేందుకు ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588